


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 9 ఏప్రిల్ 2025 17 పేజీలు


# బెట్టింగ్ మత్తులో..
# యువత చిత్తు..





- వ్యసనంగా మారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి
- క్రికెట్ ప్రేమికులకు ఐపీఎల్ ఓ పండగ
- లాభం చూపి.. ఊబిలోకి లాగుతున్న జూదం
- బెట్టింగ్ మాఫియాను అరికట్టాలని కోరుతున్న తల్లిదండ్రులు

సూర్య కోనరావుపేట

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందడి ప్రారంభమైన నాటి నుండి క్రికెట్ ప్రేమికులకు పండగే. అయితే క్రికెట్ పండుగ కాస్త బెట్టింగ్గా మారి ఆశావాహుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. అవసరాలు తీరాలంటే డబ్బు కావాలి. కానీ ఆ డబ్బు సంపాదించేందుకు ఎంచుకునే మార్గాలు చాల ముఖ్యం. కూర్చున్న చోట డబ్బు కావాలనే ఆశతో జీవితం గాడి తప్పి ఇటీవల వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. 2లో

## రాజన్నసిరిసిల్ల జిల్లాలో దారుణం

- భూ తగాదాతో సొంత బాబాయ్ కుటుంబంపై కత్తితో దాడి
- ముగ్గురు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు
- రెండున్నర ఏళ్ల చిన్నారి పరిస్థితి విషమం
- గర్భవతిపై కూడా కత్తితో దాడి చేసిన కిరాతకుడు
- మెరుగైన వైద్యం కోసం చిన్నారిని కరీంనగర్ తరలించిన వైద్యులు
- పరారీలో నిందితులు





సూర్య రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. కేవలం రెండున్నర ఫీట్ల దారి భూమి కోసం జరిగిన భూ తగాదాలతో ఉన్నాదిలా మారిన యువకుడు సొంత బాబాయి కుటుంబం పైనే దాడికి పాల్పడ్డాడు. ఉన్మాది దాడిలో రెండున్నర ఏళ్ల చిన్నారి కడుపులో కత్తిపోట్లు కావడంతో పేగులు బయటపడ్డాయి. పరిస్థితి విషమంగా ఉన్న చిన్నారిని వైద్యులు హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. దాడిలో గాయపడ్డ భార్యా,భర్తకు సిరిసిల్ల జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కత్తిపోట్లకు గురైన మహిళ గర్భవతి కావడం విషాద కరం. సంఘటన వివరాల్లోకి వెళితే సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన కలికోట వెంకటేష్ కు అతని అన్న కుటుంబానికి గత కొంతకాలంగా దారి విషయంలో గొడవలు జరుగుతున్నాయి.ఈ విషయంలో ఇద్దరు కుటుంబ సభ్యులు (మిగతా 2లో)



నిందితుడు

## రాజకీయాలకు అతీతంగా..
# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి / కొడిమ్యాల

రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలం సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో(మిగతా 2లో)



## ఏసీబీ వలలో కమ్యూనిటీ కోఆర్డినేటర్

సూర్య జమ్మికుంట

జమ్మికుంట ఐకెపి కార్యాలయంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సురేష్ స్వప్న అనే వివోఏ వద్ద పది వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్వప్న గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామేక్య సంఘం సహాయకు రాలుగా పని చేస్తుంది. తనకు రావాల్సిన సంవత్సర జీతం అరవై వేల చెక్కును ఇవ్వడానికి కో ఆర్డినేటర్ సురేష్ 20000 లంచం (మిగతా 2లో)



# బెట్టింగ్ మత్తులో.. యువత చిత్తు..

సూర్య, కోనరావుపేట

**- ఈజీ మని ఆశ చూపి..**

యువతతో పాటు పలువురు ఈ బెట్టింగ్‌లో పాల్గొంటూ ఈజీ మని అనే వ్యవహారంగా మొదలై వ్యసనంగా మారిపోతున్నారు. జిల్లా, మండల స్థాయిలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో సైతం బెట్టింగ్ వెనకడుగు వేయడం లేదు. అలాగే,బెట్టింగు పాల్పడే వారిలో సుమారు 60 శాతం18-35 యేండ్ల వయసు గల వారే.నియంత్రణ లేని ప్లాట్ ఫామ్ అనేక యాప్స్ చట్టపరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నందున డబ్బును వెనక్కి తీసుకునే అవకాశం లేకుండా పోతుంది. ఆన్లైన్ బెట్టింగ్లో పాల్గొన్న వారు,ప్రోత్సహించిన వారిపై తెలంగాణ గేమింగ్ చట్టం 2017నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో పోలీసులు, నిఘా వ్యవస్థ అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకునే పరిస్థితిపటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.అలాగే నష్టపోయినప్పుడు చిరాకు, ఆగ్రహం, ఆందోళన కుమారుడు ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడో ఎప్పటికప్పుడువంటివాటికి లోనవుతుంటారు. తల్లిదండ్రులు తమ కుమారుడు ఎలాంటి పరిస్థితి లో ఉన్నాడో తెలుసుకోవాల్సిన బాధ్యత కూడ అవసరమే.

**- మానలేని వ్యసనం..**

కొంత మొత్తంలో డబ్బులు రాగానే ఆన్లైన్ బెట్టింగ్, రమ్మీ వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారు. కొద్ది పాటు లాభాలు చూసిన తర్వాతే ఇక ఆట మొదలవుతుంది. లాభాలు చూపించినట్లుగా చూపిస్తూనే వీలైనంత దోచుకునేలా ప్రోగ్రామింగ్ డిజైన్ చేసి ఉంటాయి. దీనిపై అవగాహన లేకపోవడంతో భానిసగా మారి ఉన్న డబ్బులను పోగొట్టుకుంటూరు. ఆన్లైన్ లోన్ యాప్ కంపెనీలు అప్పులు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి, వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరించి, ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాయి.

**బెట్టింగ్ యాప్స్ తో లాభాలు ఉండవు..**

**- ఎస్సై కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి**



ఆన్లైన్ యాప్స్ బెట్టింగ్ లో ఎలాంటి లాభాలు ఉండవు. ఇప్పటికే ప్రభుత్వం బెట్టింగ్ యాప్ లను నిషేధించింది. ఇలాంటి వాటిని ప్రచారం చేసినట్లయితే వారిపైన కూడ కేసులు నమోదు చేస్తాం.మండలంలో ఇలాంటి జూదాలకు పాల్పడే ముఠాల పై నిఘా ఏర్పాటు చేశాం. వినోదం కోసమని మొదలెట్టే యువతలో ఇది వ్యసనంగా మారిపోయింది. ఆర్థిక నష్టాలు, వ్యసనం, చట్టపరమైన పరిణా మాలకుదారితీస్తాయి. ఈజీ మని, బెట్టింగ్ యాప్స్ తో అధిక లాభాలు కలిగిస్తాయని ఆశలు కల్పించి మోసం చేస్తారన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

పలు మార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోగా, ఇద్దరిపై పిటి కేసులు కూడా నమోదు అయ్యాయి. ఈ కోవలోని మంగళవారం కూడా పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాల మధ్య పంచాయతీ జరిగినట్లు సమాచారం. కాగా సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో కలికోట వెంకటేష్ అన్న కొడుకు కలికోట పృథ్వి తన స్నేహితులు ఆయన సాయి మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులతో ఇంటికి వచ్చి తనపై తన భార్య ఏంజెల్,కొడుకు శివ త్రినేత్రలపై కత్తితో విజయశిక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడని బాధితుడు వెంకటేష్ తెలిపారు. ఉన్మాది దాడిలో గర్భవతిగా ఉన్న తన భార్య చేతికి,కడుపులో గాయం కాగా భార్య ఎత్తుకొని ఉన్న రెండున్నర ఏళ్ల శివ త్రినేత్ర కడుపులో తీవ్ర గాయమై పేగులు బయటకు వచ్చాయని ఆయన అన్నారు. చిన్నారిని హుటాహుటిన సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం వైద్యులు కరీంనగర్ తరలించారు. కలికోట వెంకటేష్ భార్య ఏంజెల్ కు జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా దాడి అనంతరం నిందితుడు కలికోట పృథ్వి అతని స్నేహితుడు సాయితో పాటు మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

**పోలీసులు పట్టించుకోకపోవడం వల్లే దాడి**

**- బాధితుడు వెంకటేష్**



తమ ఇరు కుటుంబాల మధ్య గొడవలపై పలుసార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించు కోలేదని కత్తిపోట్లకు గురైన బాధితుడు కలికోట వెంకటేష్ ఆరోపించారు. పోలీసులు పట్టించుకోని ఉంటే ఈ దారుణం జరిగేది కాదని ఆయన మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

**- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన కలెక్టర్**

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇప్పించారు. ఈ పరీక్ష రాసి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది.ఒలంపియాడ్ లో మెరిట్ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకు న్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ 400 మంది ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణను ఇచ్చిందని తెలిపారు. వీరిలో 80 మంది మెరిట్ సాధించగా 16 మందికి మెడల్స్ వచ్చాయని తెలిపారు. మెరిట్ సాధించిన 80 మంది విద్యార్థులకు ఈనెల 24 నుండి మరో దఫా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతృప్తినిస్తోందని అన్నారు. అవకాశం, వేదిక ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతోమంది పిల్లలు విజయం సాధిస్తారని నిరూపితమైందని అన్నారు. ఈ వేసవిలో చేపట్టబోయే మరిన్ని శిక్షణ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఎప్పుడూ చేయూతనిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి అవకాశాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. ఒలంపియార్డులో మెరిట్ సాధించిన 80 మందికి ఈనెల 23 నుండి వచ్చే నెల 11 వరకు మరో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా..

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి కేంద్ర మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పాటు కొడిమ్యాల మండల కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే. అట్లాగే 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నిర్మించిన సీసీ రోడ్లను, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం. ముఖ్యంగా చొప్ప దండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తా"అని పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో కమ్యూనిటీ కోఆర్డినేటర్

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశాడు. తనకు వచ్చే జీతం కేవలం నెలకు ఐదు వేలని తాను అన్ని డబ్బులు ఇవ్వలేనని స్వప్న బతిమిలాడినా సదరు కోఆర్డినేటర్ వినక పోవడం తో ఏ సి బి అధికారులను ఆశ్రయించింది.అయితే మొదటగా పది వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏ సి బి అధికారులు.ప్రభుత్వ అధికారులు ఎవరు లంచం డిమాండ్ చేసిన తమను ఆశ్రయించాలని తప్పకుండా న్యాయం చేస్తామని ఏ సి బి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లా డుతూ కొద్ది సంవత్సరాల నుండి తమకు వచ్చే డబ్బుల కోసం అనేకసార్లు సీసీ కి డబ్బులు ఇవ్వడం జరిగిందని తనలాగే మిగతా వారిని ఇబ్బందులకు గురిచేసుకున్నాడని ఇలాంటి పరిస్థితి మళ్లీ తిరిగి రాకూడదనే ఉద్దేశంతోనే ఏసీబీని ఆశ్రయించినట్లు పేర్కొంది. కాగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతినెలా మొదటి తారీకు రోజునే జీతాలు వస్తున్నాయని ఇలాంటి అధికారులు ఉండటం వల్ల జీతాలను ఆపివేస్తూ లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

సూర్య, వీణవంక

ఓ మహిళ నిద్రిస్తున్న సమయాన ఆమె మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన అవరకొండ సరమ్మ భర్త గట్టయ్య మంగళవారం తెల్లవారుజామున తన ఇంటి ముందు నిద్రపోగా కొద్ది సేపటికి లేచి చూసుకునే సరికి తన మెడలో ఉన్న 2.5 తులాల బంగారు పుస్తే తాడు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసి వెళ్ళాడని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## గంగాధర మోడల్ స్కూల్ లో క్రీడాసామాగ్రి చోరీ

సూర్య, గంగాధర



గంగాధర మండలం న్యాలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో చోరీ జరిగినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ మంగళవారం ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారంగా ఈ నెల 5 న సీసీ కెమెరాలు పాఠశాలలు ఏర్పాటు చేయగా. వాటిని నిన్న పర్యవేక్షించే క్రమంలో గత రెండు రోజుల దృశ్యాలు కనిపించడం లేదని, కెమెరా ఉన్న ప్రదేశం చూస్తే కెమెరా కూడా లేదని పిర్యాదు లో తెలిపారు. క్రీడ రూమ్ ను పరిశీలించగా క్రీడలకు సంబంధించిన బ్యాట్లు, వికెట్లు, గడియారాలు. చోరీ అయాయి అని గుర్తించినట్లు పిర్యాదు లో పేర్కొన్నారు. స్థానిక గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఇట్టి ఫిర్యాదు పై ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ.. వీటి మొత్తం విలువ సుమారు 15000/- వరకు ఉండొచ్చు అని తెలిపారు, ప్రిన్సిపాల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

### మహిళా సంఘాల ద్వారా

# ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## - ప్రతి మండలంలో 2 షాపుల చొప్పున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మహిళా సంఘాల ద్వారా ఎరువుల & విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్,



ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారినీ సంప్రదించాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు, విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్‌ల ఏర్పాటు చేస్తే ఎరువుల కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ –పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ మండలాల ఏ.పీ.ఎం. లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై సమ్మెకు సిద్ధం


**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన 5 నెలల పిఆర్సి బకాయిలను వెంటనే అందించి, పిఎఫ్, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో ఏప్రిల్ 10వ తేదీ నుండి మున్సిపల్ కార్మికులు సమ్మెకు వెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను కలిసి సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉన్నాయని,కార్మికుల చేత పని చేయించుకోవడంపై ఉన్న శ్రద్ధ వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అధికారులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య, కార్యదర్శి కాసారపు శంకర్,బాబా కిషన్,వేణు, మల్లేశం,శ్రీనివాస్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామం నుండి మొదలుకొని బంజారా పలు తండాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్ ఉపాధ్యక్షుడు రాకేష్ ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ జలంధర్ మదిమల గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్

**- అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి**
**- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి**

**సూర్యముస్తాబాద్**



అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అనిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండలం కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కల్యాణ, లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్వో సురేష్ హాజరై 141 మంది ఆడపడుచులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పేదింటి ఆడపడుచులకు వరమన్నారు. వీటిని పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, ఎమ్మార్వో సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు వైస్ చైర్మన్ రామ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు, మండల జిల్లా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**- న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్యాక్స్ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 27న జరిగే చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ, పార్టీ ఆవిర్భావ దినోత్సవ గోడ పోస్టర్‌ను మంగళవారం న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, నాయకులు గోగు లింగం యాదవ్, రామాంజనేయ గౌడ్, చెవుల మల్లేశం యాదవ్, వహిద్, బండ రమేష్, కిషోర్, ఆనందం, శంకర్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ఆంజనేయ అభిషేకం

**- భారీగా తరలివచ్చిన భక్తులు**

**సూర్య బోయినపల్లి**



మండలం విలాసాగారులోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా హనుమాన్ భక్తులు హనుమంతునికి అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి హెూమ కార్యక్రమాలు చేశారు. తొమ్మిది మంది హనుమాన్ భక్తులతో మొదలైన కార్యక్రమం దినదినంగా అభివృద్ధి చెందుతూ గ్రామంలో 141 మంది హనుమాన్ భక్తులు మాలధారణ చేశారు. 30 ఏళ్లుగా హనుమాన్ కు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తుడు ఏనుగుల కనకయ్య తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1500 మంది స్వామివారి అన్నప్రదాలు స్వీకరించినట్లు ఏనుగుల కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి సురేందర్ రెడ్డి,హనుమాన్ ఆలయ కమిటీ అధ్య



క్షులు వెంకటేశం,ఉపాధ్యక్షులు ప్రశాంత్,క్యాషియర్ మహేష్,కమిటీ సభ్యులు ఐలయ్య,భూమయ్య,హనుమాన్ భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15న రెండు మండలాలలో వాటర్ షెడ్ యాత్ర

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఏప్రిల్ 15న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట,గంభీరావుపేట్ మండలాల్లో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సమాన్ యోజన 2.0లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని,అందులో భాగంగా ఏప్రిల్ 15న ఉదయం ఎల్లారెడ్డి పేట మండలంలో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు దేవుని గట్టు తండా గ్రామంలో, మధ్యాహ్నం 2 గంటలకు గంభీరావు పేట మండలం మల్లా రెడ్డిపేట గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ నిర్మాణ భూమి పూజ మొక్కల పెంపకం శ్రమదానం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (సిరిసిల్లలో) ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన,గిరిజనేతర విద్యార్థినిలు కళాశాలలో అందుబాటులో ఉన్న బిఎ(హెచ్ ఈ పి),బి జెడ్ సి, ఎం బి జెడ్ సి,బీకాం (జనరల్), బీకాం (సి ఏ),ఎంపీసీ,ఎంపీసీఎస్, గ్రూపులలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ సాగుతోందని,అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. కళాశాలలో విద్యార్థులకు NCC, స్పోర్ట్స్, NSS అవకాశాలతో పాటు వృత్తి విద్యా కోర్సులు,ఉన్నత విద్య కోసం ఉచిత శిక్షణ ఇస్తామని, ప్రవేశాల కోసం సెల్ నంబర్లు 9110585202, 9985607074, 9550267058 సంప్రదించాలని తెలిపారు.

## మూడపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో మంగళవారం రోజున పోషణ పక్వాడా కార్యక్రమంలో బాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మొదటి 1000 రోజుల ప్రాణాలిక గురించి గర్భిణీలు, బాలింతలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకతల్లి గర్భవతిగా ఉన్నప్పటి నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు చాలా ప్రదాన్యతతో కుడిన దశగా పరిగణంలోనికి తీసుకోవాలని,గర్భిణీలు ప్రతినెల బరువును తెలుసుకుంటూ బిడ్డ యొక్క అభివృద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి అని,అంగవాడిలో లబించే అన్ని పోషక ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ శంకరమ్మ, రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పద్మ, రాదిక, సబిత గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 9 ఏప్రిల్ 2025



# సన్న బియ్యం పథకం విప్లవాత్మకం

**- పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా అమలు**
**- సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి**
**- సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంగళవారం సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నం కలెక్టర్, ఎమ్మెల్యే సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని



పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యమమే లక్ష్యంగా పయనిస్తున్నదని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతామని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వందని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం తో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ ఇంట్లో భోజనం చేసే భాగ్యం లభించిందన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి వల్ల సాధ్యమైందన్నారు. ఇంతకుముందు ధనికులు తినే సన్న బియ్యం తమలాంటి పేదవారు తింటు న్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొను గోలు చేయకుండానే రేషన్ షాప్‌ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం అభినందనీయమన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

**- జిల్లా సంక్షేమ అధికారి డా. బోనగిరి నరేష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పోషణ పక్షం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి అని జిల్లా సంక్షేమ అధికారి డా.భోనగిరి నరేష్ అన్నారు. మంగళవారం జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని తాటిపల్లి సెక్టార్‌లోని మొరపల్లి గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఈ నెల 8 నుండి 22 వరకు 15రోజుల పాటు అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా గర్భిణీలకు, 2సం.లలోపు చిన్నారులకు ఎత్తులు, బరువులు తీసి గ్రోత్ నమోదు చెయ్యడం జరిగింది. మొదటి 1000రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొదటి 1000రోజులు అనగా గర్భం ధరించిన నుండి పాప/బాబుకి 2సం.లు నిండే



వరకు అనగా గర్భిణీ 9నెలలు 270రోజులు, 2సం.ల వరకు పాప/బాబు 365రోజులు ఇలా మొత్తం 1000రోజులలో బరువు, ఎత్తు వేగంగా పెరుగుతారు అని, 80% మెదడు అభివృద్ధి జరుగుతుందని, రోగ నిరోధకశక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పాప, బాబు పుట్టిన వెంటనే ఖచ్చితంగా గంటలోపు పాలు పట్టించాలని 6నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అవగాహన కల్పించడం జరిగింది. ధరూర్ గ్రామంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ నరేష్, సింగిల్ విండో ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, పోషణ అభియాన్ జిల్లా కోర్డినేటర్ మధుకుమార్, సెక్టార్ సూపర్వైజర్ లావణ్య, ఎం ఎల్ హెచ్ పి అనుష, ఏ ఎన్ ఎం శిరీష, అంగన్వాడీ టీచర్లు పద్మరాణి, జమున, శైలజ, అంగన్వాడీ ఆయాలు, ఆశ లు హేమలత, సత్యవాణి, సి ఏ కరుణ, గర్భిణిలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.


### కొనుగోలు కేంద్రాల వద్ద

# అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఐకెపి రబి యాసంగి వారి ధాన్యం కొను గోలు సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబి యాసంగి కొనుగోలు సెంటర్లో వడగండ్ల వర్షాలు పడే అవకాశాలు ఉంటాయని తాల్పిన్ పత్తర్ లు, మంచినీరు, రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వరి ధాన్యము మాచర్ వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్లో వడగళ్ళ వానలు కురిసే అవకాశాలు ఉంటాయని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని దానిని శుభ్రంగా మాచర్ వచ్చే విధంగా తప్ప



తాలు లేకుండా తీసుకురావాలని రైతులకు అధికారులకు ఆదేశించారు. అలాగే రైతులకు మంచినీరు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

**- వాల్ రైటింగ్ రాసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య కోరుట్ల రూరల్**




కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు,ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా ఎమ్మెల్యే సంజయ్ గోడపై వాల్ రైటింగ్ రాశారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులు జాగ్రత్తలు తీసుకోవాలి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్**

**సూర్య మెట్‌పల్లి**



ఎండలు అధికంగా ఉన్నందున వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే కార్మికులు జాగ్రత్తలు వహించాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో హమాలి, దాడ్వాయి, చాట కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. వ్యవసాయ మార్కెట్లో పనిచేసే కార్మికుల ఆరోగ్యం ముఖ్యమని కార్మికులు ఎండలు తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, పర్యవేక్షకులు హరికృష్ణ, హమాలీ అధ్యక్షులు రాజయ్య, చాటా అధ్యక్షులు అయిలవ్వ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను మంత్రి జీవన్ రెడ్డి సహాయ సహకారంతో మంజూరు చేయించడం జరిగింది. పూడురి శంకర్‌కు రూ.38000, పూదూరి పద్మకు రూ.32,000, గట్ల సుశీలకు రూ.21,000, బండారి ప్రబకర్‌కు రూ.24,000, గుంజి రివివర్మకు రూ.16,000, అవునూరి రజితకు రూ.58,000 మొత్తం రూ.1,89,000 కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుడిసే జితేందర్ యాదవ్ పంపినీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగూర్ మాజి ఉపసర్పంచ్ పూడూరి రమేష్,లబ్ది దారులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో వసతులు కల్పించాలని వినతి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్లో నిర్మించిన శ్మశాన వాటిక అసంపూర్తిగా ఉన్నందున శ్మశాన వాటికలో నీటి వసతి,విద్యుత్ దీపాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాత్రి పూట దహన సంస్కారాలు చేయడం చాలా కష్టంగా ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన నీటి ట్యాంక్,హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కి దళిత నేత చిట్యాల సాయికృష్ణ వినతి పత్రం అందజేశారు.

## హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామానికి చెందిన సుమారు 100 మంది భక్తులు హనుమాన్ దీక్షలను స్వీకరించారు. దీక్షల ముగింపు సందర్భంగా చివరి మంగళవారం హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానవసేవయే మాధవ సేవగా భావించి భగవంతుని ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దీక్షపరులు తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 9 ఏప్రిల్ 2025




# ప్రధాని మోడీకి బీసీలు, ఎస్సీలు అంటే నచ్చదు

**- కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేపట్టాలి**
**- బీసీ రిజర్వేషన్‌లకు బిజెపి, బీఆర్ఎస్ దూరం**
**- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**

కేంద్రంలోని బిజెపి పార్టీ, ప్రధాని మోడీకి బీసీలు, ఎస్సీలు అంటే నచ్చదు అని, తాము శాసనసభలో ఆమోదించిన రెండు రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను కేంద్రం ఆమోదించక పోతే కాంగ్రెస్ పార్టీలో రాజకీయ రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేసి తీరుతామని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల (గ్రామీణ, పట్టణ, స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్) బిల్లు-2025, తెలంగాణ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు (విద్యా సంస్థలలో సీట్లు, రాష్ట్ర పరిధిలోని సేవలలో నియామకాలు, పోస్టుల రిజర్వేషన్) బిల్లు-2025, వెనుకబడిన తరగతుల (బీసీలు) రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు వివరించారు. కుల గణన చేసే సమయంలో కొంతమంది నిందలు చేసే కార్యక్రమం, విమర్శలు చేసినప్పటికీ ఆ తర్వాత వారు వాస్తవాలు తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. బీసీ సామాజిక వర్గాన్ని సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. బీసీలు అన్ని రంగాల్లో అర్హులు అనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఇటీవల న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బీసీల పోరు గర్జన మహాధర్నా దేశంలో ఉన్న బీసీలను ఆకర్షించిందని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లోనూ ఆమోదించి అమలు చేయాలని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలనే ప్రధాన డిమాండ్లతో మహా ధర్నా చేపట్టినట్లు రాజ్ ఠాకూర్ వివరించారు. నేడు భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ వైపు చూస్తూ ఉన్నాయని, అవసరమైతే తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని కూడా ప్రకటించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా బీసీలు చేస్తున్న ఆందోళనలకు దేశంలోని అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నప్పటికీ తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలో మద్దతు పలక పోవడం చూస్తుంటే వారికి బీసీల పట్ల ఉన్న గౌరవం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బహుజనులు అండగా ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ధీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలు ప్రజల ఆస్తి

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలలు ప్రజల ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. మంగళవారం ఆయన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల ప్రముఖ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ పిల్లలకు చేతి రాతలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినీ, విద్యార్థులు వంగ మేఘన, ఆకారపు హరినాథ్ రెడ్డి, అనవేన వైష్ణవి, పెంతల దేవిశ్రీ, పొన్నాల వర్షిత్, ముస్కె కారుణ్యలు చేతిరాతలో అత్యంత ప్రతిభ కనబరిచారు. వీరి ప్రతిభకు మెచ్చి దిడ్డి సతీష్ ప్రశంసా పత్రాలు పంపించగా, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్, శ్రీవాణిలు మంగళవారం వాటిని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రజల సొమ్ముతోనే ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, ఉన్న ఊరు - కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి కష్టించి సంపాదించిన వేలాది రూపాయల డబ్బును వృధా చేసుకోవద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఊషన్నపల్లి పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ బుక్కులు, స్కూల్ యూనిఫాం, సన్న బియ్యంతో శుచి, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఇతర విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్యను ప్రవేశ పెడుతున్నామని, ఉచితంగా నవోదయ కోచింగ్ ఇస్తామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. తల్లి దండ్రుల కోరిక మేరకు పాఠశాల పిల్లలకు తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ భాషను నేర్పిస్తామన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, టీచర్లు అమృత సురేష్ కుమార్, కొనకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.



## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

**- డి.ఆర్.డి.ఓ కాలాందిని**

**సూర్య-పెద్దపెల్లి రూరల్**



జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీలో పని కల్పించాలని డిఆర్డిఓ కాలాందిని అన్నారు.మంగళవారం డిఆర్‌డిఓ ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని అన్నారు. పనుల వద్ద వేసవికాలం దృష్ట్యా పంచాయతీ నుండి మంచినీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని సూచించారు. కూలీలకు ప్రతిరోజు 307 రూపా యలు పడేలా కొలతలు చేసి పని చేయించాలని ఆదేశించారు. ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులు వర్క్ విసిట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఫయాజ్ అలీ,ఏపీఓ రమేష్ బాబు, జేఈ రాజయ్య, టిఏలు వెంకటేష్, దివ్య, సురేష్ ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి అభిషేకం

**సూర్య ఎలిగేడు**



మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారం వేద పండితుల ఆధ్వర్యంలో అంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆలయంలో హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు కొమురయ్య, రాజేశం, అంజయ్య, బాలాజీ, సతీష్, రవి, మల్లేశం, పసట్ల రాజేశం, చందు, అంజయ్య, స్వామి, అప్పాల శేఖర్, హరీష్, అరవింద్, శ్రీకాంత్, శ్రీరామ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ వసంత-మోహన్ రావు, మాజీ ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్, పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి కావాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి 1,2026 నాటికి జిల్లాలో చేపట్టిన 7 తాసిల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా 4.5 కోట్లతో మంథని పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డి.ఆర్.డి.ఓ.కాలిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవం

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండల కేంద్రంలోని ఆర్వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత సమతా లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేయాలన్నారు. విద్య పేదరికాన్ని దూరం చేస్తుందని, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. విద్యార్థుల లక్ష్యాలను చేరుకునే విధంగా మా పాఠశాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో వివిధ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ (1),అనస్థటిస్ట్ (1), సైక్రియాటిస్ట్ (1) స్టాఫ్ నర్స్ (14) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మంగళవారం తెలిపారు.ధరఖాస్తు ఫారమ్, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్సైట్ www.peddapalli.telangana.gov.in నందు ప్రదర్శించడం జరిగిందని, ఆ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

**సూర్య పాలకుర్తి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. ఈ నెల 4న శాసనసభ్యులు మఖాన్ సింగ్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ పరంపరలో భాగంగానే మంగళవారం ఎమ్మెల్యే సతీమణి మనాలి మండలంలోని ఈశాలతక్కలపల్లి కొత్తపల్లి రామారావు పల్లె గ్రామాలలో సన్నబియ్యం లబ్ధిదారులకు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముక్కెర శ్రీనివాస్ తో పాటు మంచినీళ్ల భాస్కర్, ఐఎన్టీయూసీ యూత్ కాంగ్రెస్ చెందిన నాయకులు డాక్టర్ తిరుపతి, అనిల్, మధుకర్, లింగయ్య, రాజ్ కుమార్, మల్లేష్, నర్సింగ్గం తదితరులు హాజరయ్యారు.

# జీవన్ రెడ్డి నిర్ణయం వల్లే నన్ను పార్టీలోకి చేర్చుకున్నారు

## - మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యల పై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

## - సీఎం రేవంత్ రెడ్డి తో కలసి పని చేస్తున్నాం

**సూర్య జగిత్యాల**

మాజీ ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి గత ఎన్నికల్లోతాను చివరిసారి పోటీలో ఉంటానని చెప్పిన మాటల వల్లే ముఖ్యమంత్రి తనను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిక అంశంపై మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే స్పందించారు. ప్రభుత్వం పటిష్టంగా ఉండాలని సీఎం ఆలోచించడం తప్పు కాదని, జగిత్యాల అభివృద్ధి



కావాలనే ఆలోచనలో తాను ఉన్నా నన్నారు. జీవన్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని, కాంగ్రెస్ పార్టీ మరో సారి ఎంపీ సీటు అవకాశం కల్పించినప్పటికి నీ ఫలితం లేదన్నారు. ఆ సమయం లో తన కోసం అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన ఇద్దరు ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, 23 మంది సర్పంచులను చేర్చుకున్నారనీ గుర్తు చేశారు. ప్రభుత్వం అన్ని రకాలుగా చూసుకుంటామని చెప్పి ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులను పార్టీ లో చేర్చు కున్నదన్నారు. గత ఎన్నికల్లో చివరి ఎన్నికలు అని జీవన్ రెడ్డి చెప్పారనీ, పార్టీ భవిష్యత్తు కోసం సీఎం చేర్చు కోవడంలో తప్పేముంది అని ప్రశ్నించారు. తన పార్టీ చేరిక అంశంపై జీవన్ రెడ్డి ఎందుకు అసహనం వ్యక్తం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు

# ఎండాకాలం నీటి సమస్య పై సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే

## - కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లత

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 59 వార్డులకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ అన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు నీటి సమస్య





రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. వార్డులలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు.నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాటర్ పైప్లైన్ గ్యాప్స్ ,లీకేజీస్ గుర్తించి వాటిని మరమ్మత్తులను చేయాలని తెలిపారు.. మిషన్ భగీరథ వాటర్ ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి నీరు ఎక్కువగా అందించేలా చూడాలని తెలిపారు.. నీటి సరఫరా తక్కువగా ఉన్న వార్డ్ లలో ట్యాంకర్లు అందుబా టులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కమిష నర్ మోహన్ , కోరుట్ల మున్సిపల్ కమిష నర్ అల్లె మారుతి ప్రసాద్, మున్సిపల్ డి.ఈలు, ఏ.ఈలు, మిషన్ భగీరథ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పర్యవేక్షణతోనే తల్లి, బిడ్డల ఆరోగ్యం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత రాణి


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నిరంతర పర్యవేక్షణ ఆరోగ్య సలహాలు పొందడం ద్వారా గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐ సి డి ఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జంబిగద్దె అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీల బరువు, ఎత్తు, జబ్బ కొలత తీసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి తగిన సలహాలు అందజేశారు. గర్భిణీ అయినప్పటి నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు గల మొదటి వెయ్యి రోజుల ప్రాము ఖ్యత, తీసుకోవలసిన జాగ్రత్తలు సూపర్వైజర్ కవిత రాణి తల్లులకు వివరించారు. 2 సంవత్సరాల లోపు పిల్లల గ్రోత్ మానిటరింగ్ ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని తల్లులకు వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈనెల 8 నుండి 22 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నీలవేణి, దయావతి, యతీశ్వరి, రజిని, శివ ప్రియ, కళావతి, రామలక్ష్మి, మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి స్పాట్ రెమ్యునరేషన్ రేట్లను రెట్టింపు చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎస్ఎస్సి పరీక్ష పత్రాల మూల్యాంకన భత్యాన్ని, అలాగే సిబ్బందికి చెల్లించే గౌరవ వేతనం వెంటనే రెట్టింపు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ బైరం హరికిరణ్ పాఠశాల విద్యాశాఖను కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కే. రాము కు వినతి పత్రం సమర్పించారు. జీవో నెంబర్ 18 ద్వారా స్పాట్ రేట్లు అమల్లోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు పెంచకపోవడం ఆశాస్త్రీయం అన్నారు.స్పెషల్ అసిస్టెంట్లకు సైతం రవాణా భత్యం, దినసరి భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో లాగా స్పాట్ ముగిసే రోజునే రెమ్యునరేషన్ నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.

# జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లా అడ్వయి జరీ కమిటి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగి ంది. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న మూడు నూతన స్కానింగ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్, 10 రెన్యువల్ సెంటర్స్ కు అనుమతి ఇచ్చే విషయం గురించి సలహా సంఘ సభ్యులతో చర్చించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబంధ నలు అతిక్రమి ంచిన మూడు స్కానింగ్ సెంటర్లకు జరిమానా విధించడం హెచ్చరిక నోటీ సులు జారీ చేయడం గురించి వివరించారు. మాతా శిశు సంరక్షణ అధికా రి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చిం చారు. ప్రతినెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచడం. 5వ తారీఖు లోపల వారి కి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచిం చారు. ప్రస్తు తం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నా యి. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సి హెచ్ ఐ డాక్టర్ ఏ శ్రీనివాస్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ విశ్వభారతి, డాక్టర్ సాయి సుధా, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తౌటు రామచంద్రం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ , తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మారేడుపల్లి లో సన్న బియ్యం పంపిణీ

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మండలంలోని మారేడుపల్లి రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు బాలసాని మల్లేశం, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, లత లబ్ధిదారు లతో కలిసి పాల్గొన్నారు. సన్న బియ్యం పొందిన లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మరాఠీ లింగయ్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలి

**సూర్య మెట్‌పల్లి**



నేడు పట్టణంలో నిర్వహించే వీరా హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు కోరారు. ఈ నెల 9వ తేది అనగా (నేడు) బుధవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని కాశీబాగ్ హనుమాన్ దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు వీరా హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ ఉంటుందని ఈ యాత్రను హనుమాన్ దీక్ష పరులు, భక్తులు, ప్రజలు విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, మెట్‌పల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, పట్టణ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, ముక్క నరేష్, గుండు ప్రభాకర్, ఉత్తేజ్‌లు కోరారు.

# జిల్లా పశు వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం గోధుర్, ఇబ్రహీంపట్నం పశు వైద్యాశాలలను జిల్లా పశువైద్యాధికారి డా. వేణుగోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భారత పశు గాణన గురించి పశువైద్య సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా, శైలజ, పశు వైద్య సిబ్బంది జమున, రవితేజ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో అపస్మారక స్థితిలో పడి ఉన్న మగ వ్యక్తి మెట్పల్లి ప్రభుత్వ ఆస్పటల్ లో చికిత్స పొందుతూ మరణించినాడు. ఇబ్రహీంపట్నం మండలంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా అది చూసినవారు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది అట్టి వ్యక్తిని మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ కార్డియాక్ అరెస్టుతో మృతి చెందినట్లుగా మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ ధృవీకరించినారు. ఆ వ్యక్తి చామనఛాయ కలర్ కలిగి ఉండి, అందాద 5.5 ఎత్తు కలిగి ఉన్నాడు.ఇట్టి వ్యక్తి ఆనవాళ్లు గుర్తించిన వారు క్రింద తెలిపిన నెంబర్లకి సమాచారం అందించగలరు. డీఎస్పీ మెట్పల్లి-8712656803,సీఐ మెట్పల్లి-8712656819, ఎస్సై ఇబ్రహీంపట్నం-8712656795.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**సూర్య సారంగాపూర్**



వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. నర్సరీల పెంపకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే మండలంలోని పెంబట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీలత పంచాయతి కార్యదర్సులు పాల్గొన్నారు.

# సబ్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య,రాయికల్**



మండలం లోని అయోధ్య గ్రామం లో నూతనముగా నిర్మిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్,జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డా.ఆకుల శ్రీనివాస్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హెల్త్ సెంటర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరి వెంట ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు సతీష్ కుమార్,ఎన్.హెచ్.ఎం.జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్,మాజీ సర్పంచ్ ఎద్మల శారద కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో స్పేస్ ఆన్ వీల్స్ మొబైల్ ఎగ్జిబిషన్

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక గురుకుల పాఠశాలలో మంగళవారం స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ వారు చేపట్టబడిన వినూత్న ప్రచార యాత్రలో అంత ర్భాగం. అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్న లక్ష్యంతో ఎన్ఆర్ఎస్సి సంస్థ "స్పేస్ ఆన్ వీల్స్" 2 సంవత్సరాలుగా నిర్వ హిస్తున్నారు. దీని ప్రధాన నినాదం "రీచ్ ది అన్‌రీచెబుల్ అంతరిక్ష విద్య, దాని అనుభవాలను సందర్శించడానికి తక్కువ అవకాశాలు ఉన్న గ్రామీణ పిల్లలకు అందించడం దీని లక్ష్యం. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బస్సు ఉపయోగించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గల కళాశాలలు,



పాఠశాలల విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానాన్ని తీసుకువెళ్లే లక్ష్యంతో రూపొందించారు. ఈ ప్రత్యేక వాహనంలో ఉపగ్రహ నమూనాలు, లాంచ్ వెహికల్స్, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు, భవిష్యత్తు ప్రాజెక్టుల వివరాలు, అంతరిక్ష విజ్ఞాన సంబంధిత వీడియోలు చూపిం చారు. ప్రదర్శనలో పాల్గొన్న ముఖ్య అతిథి సైంటిస్ట్ డాక్టర్ ఆర్. శ్రీనివాస్, ఎన్ఆర్ఎస్సి విద్యార్థులకు "ఒవర్వ్యూ ఆఫ్ ఇస్రో అండ్ ఇట్స్ అచ్చీవ్మెంట్స్" అనే అంశం మీద కూలంకషంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగావివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సహనంతో సమాధానాలు చెబుతూ విజ్ఞానాన్ని మరింత స్పష్టంగా వివరించారు. ఈ ప్రదర్శన అనంతరం విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలన్నా ఆసక్తిని వ్యక్తి పరిచారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే ఎన్ఆర్ఎస్సి శాస్త్రవేత్త డాక్టర్ టి. శంకర్ ప్రసాద్ వివిధ ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాల నమూనాలను వివరించారు. భారత అంతరిక్ష విజ్ఞానాన్ని అందరికీ చేరవేయడంలో ఇస్రో, ఎన్ ఆర్ ఎస్ సి చేస్తున్న ఈ కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమం తర్వాత, విద్యార్థులకు ఇంత అద్భు తమైన అవకాశాన్ని అందించినందుకు శాస్త్రవే త్తలను డైరెక్టర్ కల్నల్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఉపాధ్యాయులు సత్కరించారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 14న జిల్లాకేంద్రంలో జిల్లా యంత్రాం గం ఆధ్వర్యంలో నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలపై పలు ప్రజాసంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో మంగళవా రం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



ఉత్సవాలు ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, ఉత్సవ కమిటీ సభ్యులు జయంతి ఉత్సవాలపై తమ సలహాలను, సూచనలను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని, ప్రజాసేవలో ఉన్నవారికి అవార్డులు ఇవ్వాలని పలువురు సంఘాల నేతలు అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సభ్యుల సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామని, సాంస్కృతిక బృందం కళాకారుల ప్రదర్శన ఏర్పాటు చేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటే శ్వర్లు, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన

**సూర్య, వీణవంక**

ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామ, గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరి రక్షణ పాదయాత్ర వీణవంక మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలవల రామచంద్రం, గోపు మల్లారెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ కలలుకన్న స్వరాజ్యాన్ని బిజెపి విచ్ఛిన్నం చేస్తుందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను బిజెపి నాయ కులు అవహేళన చేస్తున్నారని, వీటిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ వాడ, వాడలా, గ్రామ, గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా



గ్రామ, గ్రామాన ప్రజలకు బిజెపి చేస్తున్న అరాచకాలను తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, జమ్మి కుంట మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, రషీద్, సతీష్ గౌడ్, దేవాలయ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, కొత్తిరెడ్డి లావణ్య, కనవేని నాగమణి, యువజన విభాగం ఉపాధ్యక్షులు పోతరవేన సతీష్ యాదవ్, ఐలయ్య యాదవ్, గెల్లు శ్రీని వాస్ యాదవ్, నల్ల కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, రవి, మాజీ ఎంపిటిసి జీడీ దేవేందర్, లక్ష్మణ్, ఆవాల రామకృష్ణ, మసీద్, బాబా, మద్దుల ప్రశాంత్ పటేల్, పొట్టి రాజయ్య, సతీష్ గౌడ్, పైడి కుమార్, మండల గట్టయ్య, జగన్ రెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, బండారి లక్ష్మణ్, జడల శ్రీకాంత్, విద్యాసాగర్, అడిగొప్పుల సంపత్, జైపాల్ రెడ్డి, దుర్గం బిక్షపతి, మధుకర్, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాలను, ఫెర్టిలిటీ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్

## - తనిఖీలు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ టీం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని స్కానింగ్ కేంద్రాలను, ఫెర్టిలిటీ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం



తనిఖీ చేయడం జరిగింది. అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, అందులో పని చేస్తున్న డాక్టర్స్ క్వాలిఫికేషన్ వెరిఫికేషన్, గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం -1994, రూల్స్ 1996 అమలవు తున్న తీరు, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపే బోర్డులు ప్రదర్శిస్తున్నారా లేదా, స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తున్న తీరు, లింగ నిర్ధారణ పరీక్ష లు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించడాన్ని పరిశీలించడం జరిగింది. ఈ స్కానింగ్ కేంద్రల, ఫెర్టిలిటీ కేంద్రాల యొక్క తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకటరమణ తెలియజే శారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పి.సి.పి.ఎన్.డి.టి ప్రోగ్రామ్ అధికారి డా.సన జవేరియా, ఏఎస్ఐ విజయమణి, రాజగోపాల్ డెమో, రమేశ్ డీఈవో, సుపెర్వైజర్ సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాల యం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళ వారం అదనపు



కలెక్టర్ లక్ష్మి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బం ది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహి స్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కల్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అండర్ 19 మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ ఏప్రిల్ 10వ తేదీన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అండర్ 19 మెన్ అండ్ ఉమెన్ సెల క్షన్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 10 ఏప్రిల్ గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీం నగర్‌లో నిర్వహించబడును. కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు ఉదయము 10.00గంటలకు అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ కు ఒరిజినల్ ఆధార్ కార్డు ఒక ఫోటో తీసుకొని రాగలరు. ఇతర వివరా లకు సంపత్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ 91006 68474 సంప్రదించగలరు.

# చిలుక వాగు కబ్జాలపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులో ఉన్న చిలుక వాగుతో పాటు పలు కుంట ల, చెరువుల భూములను కబ్జా చేశారని, వాటికి హద్దులు ఏర్పరచాలని కోరుతూ మంగళవారం కేసి క్యాంపులోని నీటి పారుదల శాఖ ఈఈ బి. శశి భూషణ్‌కి ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మ య్య ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది కబ్జాదారుల వల్ల హుజురాబాద్ ప్రజలకు అవసరమైన జల వనరు లు నష్టపోతున్నాయని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో కొంత మంది వ్యక్తుల వల్ల కుంటలు, వాగులు కబ్జాకు గురయ్యాయని అన్నారు. వెంటనే రెవిన్యూ అధికారుల సహాయంతో హద్దు లు నిర్ణయించి బఫర్ జోన్ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి హుజురాబాద్ పరిసర ప్రాంతా ల్లోని నీటి వనరులను కాపాడాలని ఆయన కోరారు.

# సైన్స్ ఒలంపియాడ్‌లో జోసెఫ్‌కు 4వ స్థానం

**సూర్య, వీణవంక**

జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఒలం పియాడ్‌లో వీణవంక మండలం ఎలబాకలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి పులిపాక జోసెఫ్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిని అభినందించారు.



# ఇండియా స్టార్ ఫ్యాషన్ అవార్డు అందుకున్న బొల్లం బాలకృష్ణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఇండియా స్టార్ వరల్డ్ రికార్డ్ సంస్థ వారు భారత దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి ఇండియా స్టార్ అవార్డుతో ఘనంగా సత్కరిస్తున్న కార్యక్ర మంలో భాగంగా తెలంగాణ రాష్ట్రము, కరీంన గర్ పట్టణం, అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కవి, రచయిత, గాయకుడు, టీచర్, బొల్లం బాలకృష్ణను గుర్తించి, ఇండియా స్టార్ ఫ్యాషన్



అవార్డును ఆన్లైన్ వేదికగా మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మాట్లాడుతూ బొల్లం బాలకృష్ణ వృత్తిపరంగా ఉపాధ్యాయు నిగా విధులు నిర్వర్తిస్తూ, ప్రవృత్తిగా దశాబ్దానికి పైగా ఆయన చేస్తున్న సాహిత్య, కళా సేవకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందచేసా మని, ఈ పురస్కార స్ఫూర్తితో భవిష్యత్తులో ఆయన సాహిత్యసేవ మరింత ఉన్నతంగా, నవ్య రీతుల్లో కొనసాగి, మరిన్ని అత్యున్నత పురస్కారా లను, సన్మాన, సత్కారాలను అందుకోవాలని ఆశిస్తున్నామని తెలుపుతూ పురస్కార గ్రహీతకు అభినందనలు తెలిపారు.

# "పోషణ పక్షం" విజయవంతం చేయాలి

## - ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు, వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. యూనిసెఫ్ సహకారంతో పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. హెల్త్, యోగ క్యాంపులు ఏర్పాటు చేయాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే ఆ పిల్లలను ఎన్.ఆర్.సికి రెఫర్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, పోషకాహార వంటల పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటినుండి శిశువు జన్మించిన తర్వాత గల వెయ్యి రోజుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిరోజు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. గృహ సందర్శనల ద్వారా పోషకాహార ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

# చలో వరంగల్..బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## - మాజీమంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చలోవరంగల్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ సన్నాహకా సమావేశాన్ని మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన కరీంనగర్ నగరంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. వరంగల్ లో లక్షలాదిమందితో ఈనెల 27వ తారీఖున భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు కరీంనగర్ అంటే ఎనలేని ప్రేమనీ...అదేవిధంగా కరీంనగర్ ప్రజలకు కేసీఆర్ అంటే ఎంతో అభిమానం అన్నారు. 2001లో సింహగర్జన పేరుతో కెసిఆర్ మొదటి సమావేశాన్ని కరీంనగర్ లోనే ఏర్పాటు చేసి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు చేసారు.తదనంతరం తెలంగాణ ఉద్యమం చేపట్టి తెలంగాణ సాధించారని తద్వారా.. తెలంగాణ రాష్ట్రం పదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. ఐతే.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలనిచ్చి గద్దెనెక్కిందన్నారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంవత్సరంనర కాలం గడిచినా నేటి వరకు ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రభుత్వ పాలన కుంటిపడిందని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్న మైందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.సమావేశం అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి పదివేల మందికి తగ్గకుండా బహిరంగ సభకు హాజరవుతామని ఎమ్మెల్యే గంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే గంగులతో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మెన్ రుద్ర రాజు, మాజీ ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత- మహేష్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సాబీర్ భాష, దుర్షెడ్ ప్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ నరసయ్య, బిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నియోజకవర్గం యువత మైనార్టీ ప్రధాన కార్యదర్శి నవాజ్ హుస్సేన్, నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు యూత్ సభ్యుల తో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య ఘర్‌తో 300 యూనిట్ల ఉచిత విద్యుత్..

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో ప్రతినెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను పొందవచ్చని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్ లో సోలార్ విద్యుత్ పై మంగళవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బీజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామని, ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు. ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్ కు 30 వేలు , 2 కే.డబ్ల్యూ కు 60 వేలు, 3 కే.డబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సోలార్ ప్లాంట్ ను మన ఇంటి పై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని, మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్ కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి ఆర్ డి ఓ కాళిందిని, ఎల్.డి.ఎం.వెంకటేష్,సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణంకు

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

## - కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం కు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం రోజు పారిశుధ్యం, ఇంజనీరింగ్ విభాగం సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులు, సమస్యల పై సుధీర్ఘంగా చర్చించారు. పలు సలహాలు, సూచనలు చేస్తూ... అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ నగర వ్యాప్తంగా నిర్మాణం చేసిన ప్రజా మరుగు దొడ్ల నిర్వాహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులు ప్రతి పబ్లిల్ టాయిలెట్ ను జాయింట్ ఇన్ స్పెక్షన్ చేసి... అందులో సౌకర్యాలను తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి మరమ్మతు పనులు ఉన్న గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసి... మరమ్మతులు చేయాలని కోరారు. నగరంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం కు శ్రీకారం చుట్టాలని... అనువైన ప్రదేశాన్ని గుర్తించి... గ్యాస్ ప్లాంటు నిర్మాణం కు ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లు పిలవాలన్నారు. కమర్షియల్ వేస్ట్ ( బల్క్ వేస్ట్) నిర్వాహణ కు టెండర్లు పిలవాలని ఆదేశించారు. కంపాక్టర్ బిన్స్ కు టెండర్లు పిలవడంతో పాటు పారిశుధ్య వాహనాల మరమ్మతు పనులు త్వరగా చేయించాలన్నారు. ఆంటి బర్థ్ కంట్రోల్ టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఎస్టీపిలో ఫ్లో మీటర్ల ఏర్పాటుకు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. నగరంలో విలీన గ్రామల డివిజన్ లలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటికి ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులు చేయాలన్నారు. చిన్న చిన్న సివిల్ వర్కు సమస్యలు ఏమున్నా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీస్కోవాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈలు, సంజీవ్, యాదగిరి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, రమేష్, డీఈలు, ఏఈ లు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది .సోమవారం కొండగట్టు గుట్టపై రాత్రి బస చేసి భక్తులు తెల్ల జామున నుంచి స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లో బారులు తీరారు .అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో వై జంక్షన్ వద్ద గల పార్కింగ్ స్థలంలో వాహనాలను పార్క్ చేసేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లను చేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు.





## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బిఎస్. లత, ఎమ్మార్వో రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - ఈ నెల 19 నిరవధిక సమ్మెబాట - యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి కాజా

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్క రించాలి, లేదంటే ఈ నెల 19 నిరవధిక సమ్మెబాట పడతామని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి కాజా పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల ప్రధాన కార్యదర్శి జంగపల్లి నరేష్ అధ్యక్షతన ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతి లని నమ్ముకుని సేవలు చేస్తున్న కనీస వేతనాలు గాని ఉద్యోగ భద్రత గాని లేదని, ప్రతి నెల వేతనాలు రావని వాపోయారు. ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానన్న హామీ నేటికి నెరవేరలేదని గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని ఉద్యోగ భద్రత కల్పిస్తానని 34 రోజుల సమ్మెసందర్భంగాఅనేక హామీలు ఇచ్చిన ప్పటికీ అవి నెరవేరలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలు చేస్తుందని గత ఆరు నెల లుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీ జేయుం చినప్పటికీ ఎస్టీవో లలో నిధులు లేక నిలిచిపో యాయి తప్ప వేతనాలు వచ్చిన పరిస్థితి లేదని, గత ఆరు నెలలుగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మి కులు చనిపోయారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని పంచాయతీ లలో దాదాపు 90 శాతం దళితులని వివక్షత తో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకు ండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుం దని 51 జీవో సవరించాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారో బార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు పోరాటాలు ధర్నాలు చేస్తున్న నిప్పుల మీద నీళ్లు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని ఇచ్చే వేతనాలు కూడా 8,500 అందరికీ అందడం లేదని ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ముఖ్య మంత్రి గారే స్వయంగా మా యూనియన్తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం మా గ్రామ పంచాయతీ కార్మికులలో మార్పు రావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడానికి మా యూనియన్తో పంచా యతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరి పించి, సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఈనెల 19 తర్వాత ఏరోజు నుండైన రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 19 తర్వాత నిరవధిక సమ్మెను విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో యూనియన్ నాయకులు ముస్తఫా, లక్ష్మయ్య,శ్రీనివాస్, వంశీ, రాజేశం, తిరుపతి మరియు కార్మికులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య, తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర, రాజ్యాంగ విలు వలను కాపాడాలని ప్రజాస్వామ్యం విలువలతో లౌకికవాదం వర్ధిల్లాలంటూ వాడవాడల నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చాలంటూ చీకటి ఒప్పందంతో చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిస్తూ,గత పది సంవత్సరాలలో చేసిన దోపిడీని,అహంకారంతో కొనసాగించిన పాలనను ఎండగడుతూ, శాంతి, అహింసలను మూల సూత్రాలుగా మనకు బోధించిన మహాత్ముడు స్ఫూర్తిగా మనుషులంతా ఒకటే అంటూ,రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలం టూ,మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అందరూ చిత్తశుద్ధితో అంకితభావంతో అందరు కృషి చేయాలని అన్నారు.అనంతరం గ్రామ చౌరస్తాలో గ్రామస్తులందరితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్,జిల్లా కోఆర్డినేటర్ చిలుక రమేష్, కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారి "మెయింటెనెన్స్ "పనులు

**సూర్య, పాలకుర్తి**



రాజీవ్ రహదారి వార్షిక మేజర్ మెయింటెనెన్స్ పనులు గత వారం రోజుల నుండి చురుగ్గా జరుగుతున్నాయి. గతంలో కలెక్టరేట్ నుండి బొమ్మకల్ క్రాస్ రోడ్ వరకు ఈ మరమ్మత్తు పనులు జరగగా ప్రస్తుతం పెద్దపెల్లి అయ్యప్ప గుడి ప్రాంతం నుండి ఇందారం క్రాస్ రోడ్ వరకు పనులు చేపట్టారు. హెచ్ కె ఆర్ టోల్ ప్లాజా యాజమాన్యం ప్రతి సంవత్సరం చేపట్టే రహదారి మైంటెనెన్స్ పనుల్లో భాగంగా ప్రస్తుతం ఈ పనులు జరుగుతు న్నాయి. పాత లేయర్ ను తొలగించి కొత్త లేయర్ నిర్మాణం చేపట్టారు. 40 ఎం ఎం లేయర్ ప్రామాణికంతో పనులు నిర్వహిస్తున్నారు. వీటికి తోడు గోదావరి బ్రిడ్జి పైన ఉన్నటువంటి మరమ్మత్తులను కూడా నిర్వహిస్తున్నామని హెచ్ కె ఆర్ యాజమాన్యం పేర్కొంది. గత అక్టోబర్ నవంబర్ మాసంలో కరీంనగర్ నుండి శామీర్పేట వరకు కూడా మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని యాజమాన్యం వివరించింది. వచ్చేనెల 15 16 తారీకు కల్లా పనులు పూర్తయితాయని హెచ్ కె ఆర్ యాజమాన్యం పేర్కొంది. ఎక్కడ కూడా ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకే ఈ వార్షిక మరమ్మతులు చేపట్టడం జరిగిందని అధికారులు స్పష్టం చేశారు.

## మారు మ్రోగిన రామనామ స్మరణ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామంలో హనుమాన్ స్వాములు ఇరు ముడి ధరించి మంగళవారం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికై బయలుదేరారు. ఆంజనేయస్వామి దీక్షాపరుల తో రామనామ స్మరణ గ్రామంలో మారు మ్రోగింది. గత నెల 20న హనుమాన్ స్వాములు దీక్ష భూని ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో పూజలు చేసి కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం కోసం ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు. ఇరుముడి నెత్తిన భూని పురవీధుల గుండా భజన సంకీర్తనలతో, రామనామ స్మరణ జపిస్తూ శోభాయమానంగా తరలి వెళ్లారు. కొండగట్టుకు బయలుదేరిన వారిలో మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, పచ్చిక శివారెడ్డి, బొడ్డుపెల్లి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్,పుల్లూరి సాగర్, జనగామ రాజ్ కుమార్,కొప్పుల వంశీ, కొప్పుల వినయ్, కొప్పుల సంతోష్, మామిడి ఐలయ్య, మూల సూర్య, సిరికొండ సూర్య, సిరికొండ అశోక్, సిరికొండ చంటి, గుడిమల్ల సది, గుడిమల్ల వరుణ్, కొండపాక అశోక్,సిరికొండ సతీష్, లగ్గం సమ్మ య్య, గుడిమల్ల వరుణ్, సిరికొండ సతీష్, లగ్గం సమ్మయ్య, పుల్లూరి ప్రవీణ్ ఉన్నారు.

## 78,865 రూపాయలకు తై బజార్ వేలం

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండల గ్రామ పంచా యతీకి చెందిన దుకాణ సముదా యాలు, తైబజార్ వేలం పాటలు మంగళవారం గ్రామపం చాయతీ కార్యాలయంలో మండల పంచా యతీ అధికారి బేరి కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఏడాది తైబజార్ వేలంలో రూ.78,865 లకు టెండర్ను కోడూరు సాయి దక్కించుకున్నారు. అలాగే గ్రామపంచాయతీలోని11 దుకాణాల సముదా యాలను పూర్వ వినియోగదారులకు అప్పగించినట్లు ఎంపీ ఓ కిరణ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, గ్రామపంచా యతీ సిబ్బంది, టెండర్దారులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు పాదయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామా నికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ చెల్కల తిరుపతి కుమారుడు చెల్కల ఆదిత్య మంగళవారం కొండగట్టుకు పాద యాత్ర ప్రారంభించారు. మరో నాలుగు రోజుల్లో జరిగే జయంతి కార్యక్రమా లకు ఆయన కొండగట్టుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజ సంపత్ పాల్గొన్నారు.


## సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడానికి నెల రోజులపాటు ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను ఈనెల 10వ తేదీ నుండి సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తరగతులను సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 10 తేదీన నిర్వహించనున్నట్టు సిరిసిల్ల పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి తెలిపారు.ఈ విద్యా సంవత్సరం ఎస్ఎస్ సి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని, విద్యార్థులు సిరిసిల్ల పోపా నిర్వహించే పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ శిబిరానికి హాజరై మంచి ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు.శిక్షణ తరగతులు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల 30 నిమిషాల వరకు నిర్వహిం చడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇల్లంతకుంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ముస్కానిపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డిని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపెల్లి సత్యనారాయణ నియమిస్తూ ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. సీనియర్ నాయకులు బాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలను చైతన్యం చేయడం, నాయకులకు, కార్యకర్తలను సమన్వయంచేయడంలో ముందుండి పార్టీ కార్యాకాలపాలను ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేశారు.బాస్కర్ రెడ్డికి మండల అధ్య క్షులుగా నియమింపబడినాడు. నియమాకం పట్ల ఎమ్మెల్యే డా.కవ్వం సత్యనారాయణకు బాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.నియమాకానికి సహ కరించిన సీనియర్ నాయకులకు,మాజీ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బాస్కర్ రెడ్డి కి ఏ ఎం సి చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి లు పూటూర్రి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న గులాబీ పండుగను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి
- లక్షలాది ప్రజాలు తరలి రావాలి


**సూర్య, ముస్తాబాద్**



బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సంద ర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో జరగబోయే "రజతో త్సవ మహాసభ" కార్యక్రమం పై ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పోస్టర్ని మంగళవారం రోజున ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సర్వర్ పాషా,ముస్తాబాద్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య,మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జహంగీర్, కోడె శ్రీనివాస్, వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న సహాయ ఆచా ర్యుల పోస్టుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం వెలువరించిన జివో 21 ని నిరసిస్తూ మంగళవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశా లలో కాంట్రాక్టు అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కొన్నేళ్లుగా యూనివర్శిటీ అనుబంధ కళాశాలలో విద్యాబోధన చేస్తున్నామని, జివో 21 వల్ల తమకు తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ కళా శాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రక టించి తమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జివో–21ను రద్దు చేయాలని, తమను రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయా లని నినదించారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర జేఏసీ సమన్వయకర్తలు మహేందర్, కుమార్, విద్యాసాగర్, వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన సదానందం, జి.శ్రీధర్, కె.తిరుపతి, జి.శ్రీకాంత్, జి.రాజేష్, 35 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సంచార ముస్లింలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం

## - చైర్మన్ ఒబెదుల్లాని కలిసి ఘనంగా సన్మానించిన సంచార ముస్లింలు

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ లో అన్ని వర్గాల కంటే అత్యంత వెనక బాటు లో ఉన్న సంచార ముస్లిం లు మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందకపోవడం ఏ రంగంలో కూడా ఎలాంటి ప్రాతినిధ్యం లేని సంచార ముస్లిం లు విద్య, ఉపాదిలో వెనకబడటం వంశపర్యంగా వస్తున్న వృత్తులు అంతరించడం లేదా నేడు చేసే పరిస్థితు లు లేకపోవడం ప్రధాన కారణంగా మారుతాయి. ఇలాంటి దుర్భర జీవితాలలో ప్రభుత్వాలు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని గత కొన్ని ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.గతంలో రేవంత్ రెడ్డి కూడా సంచార ముస్లిం తెగల ప్రాంతాల్లో పర్యటించి సంచార ముస్లిం ల సమస్యలు తెలుసుకున్నారు.ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక



దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ ని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేర్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సంచార ముస్లింలకు మరో 5000 వేల యూనిట్లు మంజూరు చేయాలని కోరడమైనది సానుకూలంగా స్పందించిన చైర్మన్ అర్హులైన సంచార ముస్లింలం దరికీ ఆదుకుంటాం అని అన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు షేర్ అలీ మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన బడ్జెట్ నేటి పరిస్థితుల్లో ఏమాత్రం సరిపోదని స్వయం ఉపాధికి పెట్టుబడి అధికంగా ఉన్నందున 100కోట్లు బడ్జెట్ కేటాయిస్తే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ స్థాపకులు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ కోశాధికారి ఎండి షాదుల్ల,సలహాదారులు ఎండి ముజాహిద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్ గారిడి పొలిటికల్ ప్రెసిడెంట్ హమీదుద్దీన్ యూత్ ప్రెసిడెంట్ ఫరూక్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, ఫకీర్ ,సంఘం అధ్యక్షుడు సలీం ,సెక్రటరీ మసూద్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఫరీద్ ,తుర్కసా సంఘం అధ్యక్షుడు ఇమామ్ పాషా, యునైటెడ్ ముస్లిం ప్రెసిడెంట్ ముజాహిద్, పస్మాంద అధ్యక్షుడు అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన సీపీఐ నేతలు

## - అడ్డుకున్న పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంటగ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని పేదలపై భారం మోపే దేశ ప్రధాని మోడీకి మూడినట్లేనని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. మంగళవారం కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించిన సిపిఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.కొద్దిసేపు పోలీసులకు, సీపీఐ నేతలకు తోపులాట జరగగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు తలకు గాయమై రక్తస్రావం అయ్యింది.కొంతమంది కిందపడగా



వారికి దెబ్బలు తగిలాయి. ఆందోళన చేస్తున్నంత సేపు వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, అర్ధరాత్రి వంటగ్యాస్ 50 రూపాయలు పెంచి పేదలపై భారం మోపి , పెట్రోల్,డీజిల్ పై రెండు రూపాయలు పెంచి వీటిని ఆయా కంపెనీలే భరించాలని కేంద్ర మంత్రి ప్రకటించడం దుర్మార్గమని, ఏదో ఒక రోజు మళ్లీ పెట్రోల్,డీజిల్ ధరలు పెంచదనే గ్యారంటీ లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,సాయవేణి రాయమల్లు,బ్రామండ్ల పెల్లి యుగంధర్,న్యాలపట్ల రాజు,బోనగిరి మహేందర్, మచ్చ రమేష్,నాయకులు కొట్టే అంజలి,చెంచల మురళి,తంగెళ్ళ సంపత్,చారి,రాజు,కూన రవి,నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ మహేష్ సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్తులు

## - రాగంపేట గ్రామస్తుల కృతజ్ఞతలు

## - అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి మండలం ఆర్నకొండ -రాగంపేట గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు రాకపోకలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదురయ్యాయి. గత కొద్ది రోజుల కిందట



కురిసిన అకాల వర్షాల వల్ల ఆ గుంతలలో భారీ స్థాయిలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనిని రాగంపేట గ్రామస్తులు వీడియో తీసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వాట్సాప్ లో పెట్టారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ స్పందించి తన సొంత ఖర్చులతో ఆర్నకొండ- రాగంపేట గ్రామాల మధ్య ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సుమారుగా 40 ట్రిప్పులకు పైగా మొరాన్ని పోసి ట్రాక్టర్ తో చదును చేయించి మరమ్మత్తులు చేపట్టారు.దీనితో గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే స్పందించడం అభినందనీ యమని గ్రామస్తులు అన్నారు.తన సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరిమహేష్ ను అర్నకొండ రాగంపేట గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి, జక్కుల అనిల్, చీకటి కుమారస్వామి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు నల్లల అఖిల్, మామిడి రాజేశం,కల్లెం రవీందర్ రెడ్డి, బూస భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవిత యాక్షన్ మైమరిపిస్తోందా..?

## - ప్రజలు,బీసీలు మాత్రం ఆసక్తి చూపడం లేదు

## - యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రంలో ఎప్పుడైనా ఏదైనా అంశం చర్చకు వస్తే చాలు... అధికార పార్టీ దానిపై సానుకూలంగా స్పందించినట్లు ప్రకటించి, వెంటనే ఆపై యాక్షన్‌లోకి దిగుతోందనిపించేలా ప్రదర్శనలు ప్రారంభిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ విమర్శించారు. ప్రత్యేకించి కల్వకుంట్ల కవిత తీరుపై ఆయన తీవ్రస్థాయిలో



విరుచుకు పడ్డారు. అసెంబ్లీలో మహాత్మాగాంధీ విగ్రహం పెదతారన్న వార్తల నేపథ్యంలో దీక్షలు చేసి, చివరికి అది కవిత వల్లే సాధ్యమైందని ప్రచారం చేసుకున్నారు. అదే తరహాలో కేంద్రంలో మహిళా సాధికారత బిల్లుపై కేంద్రం సానుకూలంగా స్పందించగానే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్షలు నిర్వహించారు. అనంతరం ఆ బిల్లు వచ్చినదే తన ప్రయత్నాల ఫలితమని చెబుతున్నారని అజీమ్ ఎద్దేవా చేశారు.ఇలాంటి ప్రతి అంశం వెనుక పథకం ఉందని ఆరోపించారు . అంబేద్కర్ విగ్రహం అంశం అయినా సరే, బీసీ ఓటర్లకు పువ్వులు పెట్టేందుకు కార్యకర్తలను వినియోగిస్తూ, కవితను నమ్మాలని ఒత్తిడి తెస్తున్నారు. కానీ, ఇప్పుడు ప్రజలు అంత సులభంగా నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు . జాగృతి సంస్థ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడ్డ బీసీ నేతలు కూడా ఇప్పుడు కవిత వెనక నిలబడేందుకు వెనుకంజ వేస్తున్నారని, ఒక్క ఇద్దరు మినహా ఎవరూ కనిపించకపోవడం గమనించదగ్గ విషయమన్నారు. ఇది కేవలం రాజకీయ నాటకమే అని ఆరోపించారు.

# మానవత్వం చాటిన ఆర్నకొండ గ్రామస్తులు

## - దహన సంస్కారాలకు విరాళాలు

**సూర్య చొప్పదండి**



మానవత్వానికి మారుపేరుగా నిలిచారు ఆర్నకొండ గ్రామస్తులు.ఆలయ పూజారి భార్య మృతి చెందగా గ్రామస్తులు అందరూ విరాళాలు సేకరించి దహన సంస్కారాలు నిర్వహించి ఆదర్శంగా.ఆర్నకొండ ప్రసాంజనేయస్వామి దేవాలయం లో అర్చకులు గా పనిచేస్తున్న నమిలికొండ మురళి కృష్ణ సతీమణి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందింది.పూజారి కుటుంబం కడు పేదరికంలో ఉన్నారు.అతడికి భార్య దహన సంస్కారాలు నిర్వహించే ఆర్థిక స్థోమత సైతం లేదు.పూజారి భార్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆలయ బాధ్యులు,గ్రామం పెద్దలు పలువురు స్పందించి ప్రజలు విరాళాలు వేసుకొని ఒక గంటలోనే సుమారు రూ 50 వేల రూపాయలు పోగుచేసి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.మిగిలిన సొమ్మును దినకర్మ నిర్వహణ కు పూజిరికే అందించనున్నామని తెలిపారు.పదేళ్ళ క్రితం ఆర్నకొండ ప్రసాంజనేయస్వామి దేవాలయం లో పూజారిగా పనిచేయటానికి వచ్చిన మురళి కృష్ణ పేదరికాన్ని జయించలేకపోయాడు.ప్రతి మలుపులో గ్రామస్థుల సహకారం మరువలేనిదని గ్రామస్థుల ఆర్థిక సహకారం లో నా వంతు ఊడుత భక్తి సహాయం ఉండటం మానసిక తృప్తి నిస్తుందని బ్రాహ్మణ అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు సింహాచలం ప్రభాకరచార్యులు విచారం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

**సూర్య జమ్మికుంట**



తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సి ఐ టి యు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో భీమ్ సేనా కు సమ్మె నోటీసు అందించారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సి లోనికి తీసుకోవాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారిగా నియమించాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు రిటైర్డ్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ డిమాండ్లతో రాష్ట్ర నాయకత్వం పలుమార్లు పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని పలుమార్లు ముఖ్యమంత్రి ని కూడా కలవడం జరిగింది అయినా కానీ తమ సమస్యల పట్ల చొరవ చూపడం లేదన్నారు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈనెల 19 తర్వాత ఏ క్షణమైన సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండిగ రవీంద్రరావు ప్రధాన కార్యదర్శి లద్నూరి కుమార్ కోశాధికారి మ్యకల్లమల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు ఆసాల సారయ్య తిరుపతి రాజ కొమురయ్య మొగిలి సంపత్ సదానందం రమేష్ రవి స్వామి ఆదిరెడ్డి భద్రయ్య 30 మంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వీర హనుమాన్ విజయ యాత్ర

**సూర్య కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ల ఆధ్వర్యంలో వీర హనుమాన్




విజయ యాత్రను మంగళవారం రాత్రి ఘనంగా చేపట్టారు. ఈ యాత్రను దండి పీఠాధిపతితో కలిసి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్ రావులు జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి యాత్రలో హనుమాన్ వేశాధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ యాత్రలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు, హనుమాన్ దీక్షాపరులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.


**తాగు నీరు అందజేసిన యూత్ సభ్యులు....**

హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్న భక్తులకు స్థానిక ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తాగు నీటిని అందజేశారు. తమ గురువు స్వర్గీయ అల్లె సంగయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన తాగు నీటి శిబిరాన్ని ప్రముఖ వైద్యులు అనూప్ రావు, రేగొండ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనీల్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం అల్లె సత్యనారాయణ, కటుకం మహాదేవ్, దగ్గుల నర్సయ్య, కటుకం ప్రసాద్,అల్లె సతీష్ కుమార్,నామాల రాకేష్,మిట్టపెల్లి సాయికృష్ణ,రాజేందర్,కళదర్,సాయి,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్

# ఎఫెక్టివ్ ప్రాబ్లం సాల్వింగ్ టూల్

- ప్రాబ్లం ఉన్న చోటికే ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు
- ప్రజా సమస్యల పరిష్కారంలో వినూత్న ఒరవడికి శ్రీకారం
- ఆన్లైన్లో సమస్యను ఎంటర్ చేస్తే చాలు అడ్రస్ వెతుక్కుంటూ నేరుగా మీ ఇంటికే
- సోషల్ మీడియాలో నెట్టింట వైరల్
- విమర్శకులు సైతం ప్రశంసిస్తున్న వైనం
- రాజకీయాలలో సాహసోపేత,సహేతుక, ప్రజలకు చేరువయ్యే ప్రయత్నమంటూ వర్ణన
- కవ్వంపల్లికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసల చిరుజల్లుల వెల్లువ




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారా?గంటల తరబడి అధికారుల కోసం నిరీక్షిస్తున్నారా?మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు గుడ్ న్యూస్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ త్వరలో అందించబోతున్నారు.ప్రజలు ఇక ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అక్కరలేదు.అధికారుల కోసం నిరీక్షించాల్సిన అవసరం అంతకన్నా లేదు.వచ్చేస్తుంది మీ ముందుకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్.కేవలం మీ సమస్యను ఆన్లైన్లో ఎంటర్ చేస్తే చాలు అడ్రస్ వెతుక్కుంటూ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులే మీ ఇంటికే నేరుగా వచ్చి సమస్యకు పరిష్కారం చూపిస్తారు.తమ పరిధిలో లేని సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు నివేదించి ఫాలో అప్ చేస్తూ పరిష్కారానికై కృషి చేస్తారు.ప్రస్తుతం సోషల్ మీడియా నెట్టింట వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ,ప్రజల సమస్యల పరిష్కార సాధనలో వినూత్న ఒరవడిని సృష్టిస్తుంది. రాజకీయ రంగంలో ఇదొక సాహసోపేతమైన ప్రయత్నంగా అభి వర్ణించబడుతుంది.విపక్ష సభ్యులను విస్తూపోయేలా చేస్తుంది.ఎమ్మెల్యే ఆన్ వీల్స్ జయహో సత్యనారాయణ అంటూ జననీరాజనం అందుకుంటుంది.గతంలో ప్రజల వద్దకే పాలన చూసాం.అందులో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా ఒక ఊరిలోనో,తాలూకాలోనో లేదా నియోజకవర్గ పరిధిలోనో వేదికను ఏర్పాటు చేస్తే,మండల నియోజకవర్గస్థాయిలో ప్రజలు తమ యొక్క సమస్యలను నివేదించుకునేవారు.తమ సమస్య పరిష్కారం కాబడిందో లేదో తెలుసుకోవడానికి మళ్లీ ఆఫీసుల చుట్టే ప్రజలు తిరగాల్సి వచ్చేది.కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రాబ్లం ఉన్న చోటికే ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను తీసుకొచ్చి సమస్యకు పరిష్కారం చూపుతుంది.ఇందుకోసం ఒక ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను రూపొందించి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ యాప్ రూపంలో ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.సమస్య రిజిస్టర్ అయ్యిందా కాలేదా, పరిష్కారం చూపబడిందా,లేదా పెండింగ్లో ఉందా అనే విషయాన్ని ప్రజలు నేరుగా ఆన్లైన్లో సమీక్షించుకునేందుకై ట్రాకింగ్ సిస్టాన్ని ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే ఆన్ వీల్ యొక్క ప్రత్యేక సుగుణంగా చెప్పవచ్చు.ఇది నిజంగా ఆహ్వానించదగ్గ పరిణామం .సౌమ్యుడిగా, నిరాడంబరుడుగా పేరున్న కవ్వంపల్లి సత్యనారాయణ అధికారం లేనప్పుడు కూడా ఒక డాక్టర్ గా నియో జకవర్గంలోని పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందించి అండగా నిలిచి లి,సత్యనారాయణుడు - సాంఘిక సేవా పరాయణుడులి అన్న మంచి పేరును కైవసం చేసుకున్నారు.అధికారంలోకి వచ్చిందే తడువుగా 25 లక్షల సొంత ఖర్చుతో వాహనాన్ని కొనుగోలు చేసి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి లిసత్యనారాయణుడు - సంస్కరణల పితామహుడు - సమస్య పరిష్కార సాధకుడులి అంటూ ప్రశంసలందుకుంటున్నాడు.ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిన లాంఛనంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయబోతున్నారు.

అధికారంలోకి రాకముందు ప్రజలను ఆకట్టుకోవడానికి, ఓటర్లను ఆకర్షించుకోవడానికి పాదయాత్రలు,బస్సు యాత్రలు,ఇంటింటికి - గడపగడపకు వంటి కార్యక్రమాల పేరుతో ప్రజల సమస్యలను తెలుసుకోవడం పరిపాటి.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో లేక,ప్రజా సమస్యలను గాలికో దిలేయడంతో విసిగిన ప్రజలు లిమా ఎమ్మెల్యే కనిపించుటలేదులి అని అక్కడక్కడ,అప్పుడప్పుడు ఏదో ఒకచోట పేపర్లలో వార్తలు రావడం చూస్తూనే ఉంటాం.అందుకు భిన్నంగా కవ్వంపల్లి గెలిచిన అనంతరం వారంలో మూడు రోజులపాటు నేరుగా ప్రజల చెంతకే వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి నడుంబించడం అభినందనీయం,ఆచరన ణీయం.రాజకీయాలంటే అధికార దుర్వినియోగానికో, అవినీతికో, అక్రమార్జనకో,అధికార దర్పానికో అనేంతలా మలినమై ప్రజలు ఈసడించుకుంటున్న ఈ తరుణంలో కవ్వంపల్లి నిర్ణయం తన నియోజకవర్గ ప్రజల పట్ల ఆయనకున్న అచంచల మైన ,అవ్యాజమైన ప్రేమకు తార్కానంగా నిలుస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది. రాజకీయాలలో ఇలాంటి సంస్కరణలు మరిన్ని పురుడోసుకోవాలి.ఎన్నికల అనంతరం ప్రజలకు - ప్రజాప్రతినిధులకు మధ్య పెరుగుతున్న అందుబాటు అంతరం తగ్గాలి. సత్యనారాయనుడి సంస్కరణల రూపంలో ప్రజలకు చేరువలో ఉంటూ పాలకుల పట్ల ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచాలి. ప్రజాస్వామ్యం అఖండమై వెలుగొందాలి. అజేయంగా ఫరిడవిల్లాలి.

ఏదేమైనాప్పటికీ ప్రజలు పాలకుల దగ్గరికెళ్ళినా, పాలకులు ప్రజల దగ్గరికే వచ్చినా అంతిమ ధ్యేయం సమస్య పరిష్కారం.అలాంటి ప్రజా సమస్యల పరిష్కార సాధనలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తీసుకున్న నూతన ఒరవడిని స్వాగతిద్దాం...

వినూత్న ఆలోచన విధానాన్ని ప్రశంసిద్దాం...

సమస్యలను నివేదిద్దాం...

పరిష్కారాన్ని ఆశిద్దాం...

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ భారత రాజకీయ యవనికపై ఒక మైలురాయిలా నిలవాలని, విప్లవాత్మక సంస్కరణ కావాలని కాంక్షిద్దాం...



**- ముల్కాల కుమార్**

## కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం కల్పించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం వైద్య సదుపాయం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఎస్ సికెఎస్) సీఐటీయూ ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ డిమాండ్ చేశారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఎస్ అండ్ డి సెక్షన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు అనవేన సంపత్ కు షావల్ దగ్గర పని చేస్తుండగా ట్రాక్ ఐరన్ ముక్క పొట్ట భాగంలో తగలగానే తీవ్ర రక్తస్రావం అయిందని, వెంటనే గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కు తరలించారని తెలిపారు. ఏరియా హాస్పిటల్ వైద్యులు ఎక్స్ రే తీసి ఇందులో ఐరన్ ముక్క ఉందని ఆపరేషన్ చేయాలని చెప్పారని, కానీ ఇక్కడ ఈ ఆపరేషన్ కు సరిపడే పరికరాలు లేవని చేతులు ఎత్తేసి కాంట్రాక్టర్ పై నెట్టివేసారని తెలిపారు. కాబట్టి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, అన్ని పరికరాలు అందుబాటులో ఉంచాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా రెఫరల్ సౌకర్యం కల్పించాలని సూచించారు.



## జమ్మికుంటలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తో కలిసి.. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జరిపారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తూ ఉన్నాయని విమర్శించారు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వాక్యాలే ఇందుకు నిదర్శనం అన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశం తో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్రను చేస్తున్నామని అన్నారు రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిసున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కమిటీ డైరెక్టర్ సూర్య లతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము రావికంటి రాజు దేశిని సదానందం పొనగంటి సారంగపాణి శ్రీహరి మోహన్ యువజన నాయకులు సాయిని రవి పంజాల అజయ్ గౌడ్ మైస మహేందర్ వార్డ్ కమిటీ అధ్యక్షులు ముద్దమల్ల రవి దొడ్డే నవీన్ శ్యామ్ చిన్నింటి నాగేంద్ర పొనగంటి విష్ణు బోళ్ల కుమార్ 23వ వార్డు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

## కులాలతో రాజకీయాలు వద్దు

### - జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బొప్ప దేవయ్య

**సూర్య సిరిసిల్ల టౌన్**




కార్పొరేషన్ రాలేదని అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులను దూరం చేసే కుట్ర జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బోప్ప దేవయ్య ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘంలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని దీనిలో ఎలాంటి నిజం లేదని అన్నారు.కుల సంఘంలో అన్ని పార్టీల వారు ఉంటారని ఏ ఒక్కరికో తొత్తుగా వ్యవహరించడం సరికాదన్నారు.కులం పేరు చెప్పకుండా ఎవరికివారు రాజకీయాలు చేసుకోవచ్చని అన్నారు.బీసీ రిజర్వేషన్ లో మున్నూరు కాపులు పెద్ద మొత్తంలో ఉంటారని రిజర్వేషన్ల వల్ల మున్నూరు కాపులకే లాభం చేకూరుతుందని అన్నారు.పార్టీలకు అతీతంగా మున్నూరు కాపుల హక్కుల కోసం పోరాడుదాం అని వారన్నారు. ఇప్పటికైనా కులంలో పార్టీలు తీసుకురావద్దని బొప్ప దేవయ్య హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పోన్నెట్టి శంకర్,ఉపాధ్యక్షులు దుమల శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు నీలి శంకర్,బైరి ప్రభాకర్,కొడిమ్యాల వేణుగోపాల్,జిల్లా సంయుక్త కార్యదర్శి ఎర్రం మల్లయ్య,ఇప్పపుల లక్ష్మణ్, ఇప్పపుల రాజు,భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గోమాతలను దొంగలించిన దుండుగులను పట్టుకోవాలని ధర్నా.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శివాలయం, లలితాంబ ఆలయంలో ఐదు గోమాతలను గత కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెల్లగా సంబంధిత శాఖ దృష్టికి తీసుకెల్లిన,ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన భక్తులు,జంతు ప్రేమికులు రాయికల్ పట్టణ శివాజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగచాటున ఆవులను తీసుకెళ్లి,కళేబరాలకు తరలిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. గోమాత దొంగిలించిన వ్యక్తులను వెంటనే పట్టుకోవాలని డిమాండ్ చేశారు.అవును గోమాతగా పూజిస్తామని, అన్యాయంగా దొంగలించిన వ్యక్తులను గుర్తించి న్యాయం చెయ్యాలని అని డిమాండ్ చేసారు.సంఘటన వివరాలు తెలుసుకున్న పోలీసులు ధర్నా వద్దకు వచ్చి,నాయకులకు సర్ది చెప్పి విరమింపచేశారు.ఈ ధర్నాలో నాయకులు ఎనగందుల రమేష్,సురతాని భాగ్యలక్ష్మి,సురేందర్, బన్న సంజీవ్,శ్రీకాంత్ రెడ్డి,మాచర్ల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

**- దోపిడీ, మోసానికి కేరాఫ్...మోదీ ప్రభుత్వం..- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 మేర పెంచడంతో సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని, తక్షణమే పెంచిన ధరను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. దోపిడీ, మోసానికి మోదీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నదని, చివరకు గ్యాస్ సిలిండర్లను సైతం విడిచిపెట్టడం లేదని మండి పడ్డారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల పేద కుటుంబాలకు మరింత నష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో, కొత్తగా గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి జీవన వ్యయాన్ని మరింత పెంచి, వారి రోజు వారీ జీవితాన్ని అతలాకుతలం చేస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఉజ్వల యోజన ద్వారా పేదలకు సబ్సిడీతో కూడిన గ్యాస్ సిలిండర్లను అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ ధరల పెంపు ఆ హామీలను గాలికి వదిలేసినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోక పోవడం దారుణమని, వంట గ్యాస్ ధర పెంచడం వల్ల గృహిణులు,



చిరు వ్యాపారులు, రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ జీ.. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఒక్కటే మిగిలాయా ? అని మండిపడ్డారు ఈసారి ద్రవ్యోల్బణం కొరడా దెబ్బ పేద మహిళల పొదుపు పైనా పడిందనీ, దోపిడీ, మోసం అనే పదాలకు మోదీ ప్రభుత్వం పర్యాయ పదంగా మారిందని రాజేందర్ రావు ధ్వజమెత్తారు.తరచూ పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నకిలీ వైద్య పత్రాలు సృష్టించి ఉద్యోగం ఇప్పించాలని యత్నం వ్యక్తి అరెస్టు,రిమాండ్.

**- కంప్యూటర్, ప్రింటర్ స్వాదీనం - ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్**

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామం లోని పి వి సి నందు కార్యాలయం సబార్డినేట్ (అటెండర్ )గా పనిచేస్తున్న బోయినిప ల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కత్తి దేవమ్మ, అనే మహిళ లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని మెడికల్ ఇన్వాల్యుడేషన్ కోసం రాజన్న సిరిసిల్ల కలెక్టర్ దరఖాస్తు పెట్టుకోగా అట్టి దరఖాస్తును పరిశీలించారు. కత్తి దేవమ్మ నకిలీ మెడికల్ రిపోర్ట్స్ సమర్పించాదని ఫిర్యాదు పై కేసు నమోదుఅయ్యింది.కరీంనగర్ కు చెందిన రిటైర్డ్ అయిన వెటర్నరీ డిపార్ట్మెంట్ కు చెందిన కరీంనగర్ కు చెందిన విక్కుర్తి కనుకయ్య ను విచారించగా కరీంనగర్ కు చెందిన మొహమ్మద్ సలీం,మొహమ్మద్ యూసుఫ్



ప్రమేయం ఉందని తెలుపగా మంగళవారం కరీంనగర్ లో యూసుఫ్ ని పట్టుకొని విచారించగా అతడు కరీంనగర్ లో గాంధీ చౌరస్తా సమీపంలో డైగ్నోస్టిక్ కొనసాగిస్తూ జీవిస్తున్నాడు.9 నెలల క్రితం మొహమ్మద్ సలీం అనే వ్యక్తి అప్పుడప్పుడు రక్త పరీక్షల కోసం ల్యాబ్ కి వెళ్ళినప్పుడు పరిచయం అవ్వగా అతడు మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికెట్స్ తయారు చేసి ఇస్తే బాగా డబ్బులు వస్తాయని చెప్పడంతో సలీం దగ్గరికి సంప్రదించిన కత్తి దేవమ్మ కు చెందిన మెడికల్ సర్టిఫికెట్స్ నకిలీవి కావాలని తెలుపగ కత్తి దేవమ్మ పేరు మీద కరీంనగర్ సన్ షైన్ హాస్పిటల్ పేరుతో యూసుఫ్ నకిలీ మెడికల్ సర్టిఫికెట్స్ తన ల్యాబ్ లో తయారు చేసి సలీం వద్ద నుండి అందుకు ?16000లు తీసుకొని దేవమ్మకు నకిలీ పత్రాలు ఇచ్చినట్లు విచారణ లో తెలింది.యూసుఫ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు, కంప్యూటర్ సిస్టం,ఒక ప్రింటర్ ను స్వాదినపరుచుకోన్నట్లు ఎస్సై తెలిపారు.

# రాజకీయ నాయకులకు కార్మికుల గోడు పట్టదా.. అన్నల్దాస్ గణేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**

బిఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్లకు పవర్ లూమ్ కార్మికులగూడు వినిపించడం లేదా అని సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ ఆరోపించారు.సిరిసిల్ల పట్టణంలో గత ఎనిమిది రోజులుగా పవర్ లూమ్ కార్మికులు, వార్పిన్,వైపని కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చీరెలకు కూలీ నిర్ణహించాలని గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ ఒకరోజు నేతన్న దీక్షను విరమింప చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లుకు, రాజకీయ నాయకులకు కార్మికుల గోడు కనిపించడం, వినిపించడం లేదా



అని ప్రశ్నించారు.మున్సిపల్ ఎన్నికలలో కార్మికుల ఓట్ల కోసం అరులు చాచే కౌన్సిలర్లు కార్మికుల వేతనాలు ఇతర సమస్యలపై మాట్లాడకుండా యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని పట్టణంలోని పవర్ లూమ్ కార్మికులు బిఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు కార్మికులు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే పరిమితం అవుతున్నారని అన్నారు. పవర్ లూమ్ కార్మికుల కూలీ సమస్యపై స్పందించని తాజా మాజీ కౌన్సిలర్లు వారి పార్టీలపై పట్టణ కార్మిక కుటుంబాలు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయాలు చేస్తుంటే బిజెపి నాయకులు మాత్రం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారే తప్ప కార్మికుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.సిరిసిల్ల పట్టణంలోని కార్మిక వర్గం రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూరం పద్మ,సిరిమల్ల సత్యం,నక్క దేవదాస్, బెజుగం సురేష్,ఉడుత రవి తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధం

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలో గుడిసె అగ్ని ప్రమాదానికి గురైంది వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన గొల్లన జ్యోతి – అశోక్ అనే దంపతులు తమ ఇద్దరి పిల్లలతో కలిసి ఓ పూరి గుడిసెలో నివసిస్తున్నారు.ఏప్పటిలాగే ఉదయం భార్యాభర్తలిద్దరూ తమ తమ పనులపై వెళ్లగా వారి ఇద్దరి కుమారులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లారు. సుమారు పది గంటల సమయంలో ఇంట్లో ముట్టించిన దీపంతో ప్రమాదవశాత్తు తాటి కమ్మల గుడిసె పూర్తిగా దగ్ధమైంది.ఈ ప్రమాదంలో నూతన ఇల్లు నిర్మించుకోవడం కోసం అప్పుగా తెచ్చిన రూ. 1,50,000/- తో పాటు రెండు మంచాలు, బీరువాలోని కట్టుబట్టలు, 50 కిలోల బియ్యం, వంట సామాగ్రి తో పాటు గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది కాగా సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ కవ్వంపల్లి రాములు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం పంచనామం నిర్వహించి పంచినామా



రిపోర్టును మండల తహశీల్దార్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. బాధితులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్.ఐ తెలిపారు. బాధితురాలు జ్యోతి మాట్లాడుతూ తమది నిరుపేద కుటుంబమని రోజు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తామన్నారు. ఇల్లు నిర్మాణం కోసం అప్పుగా తెచ్చుకున్న లక్ష 50 వేల రూపాయల నగదు బీరువాలో ఉంచగా ఖాళీ పూర్తిగా దగ్ధమైందని ఆవేదన చెందారు. ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**సూర్య - మానకొండూర్ :**



రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మానకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి అన్నారు.జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ లో భాగంగా మండల పరిధిలోని శంషా బాద్, గట్టుదుద్దనపల్లి గ్రామాలలో పాదయాత్రను మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నందగిరి రవీంద్ర చారి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్షమని ఆయన అన్నారు .దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సమన్యాయాన్ని పొందారన్నారు. రానున్న రోజుల్లో మహాత్మా గాంధీ ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి ముందు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి , శంషాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు బాకారపు సమ్మయ్య, గట్టుదుద్దనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనకం కుమార్, నిజాయితీ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చిరంజీవి, చెంజర్ల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లన కొమురయ్య, పెద్దూరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్, నాయకులు పెంచాల రాజయ్య, రామిడి తిరుపతి,కనకం అశోక్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,కొండ్ర సురేష్, సాయిరి దేవయ్య, కానుగంటి మల్లికార్జున్, శంషాబాద్, బుస కుమార్,బకారపు సంపత్,జంగవరం శతీష్, బకారపు రమేష్,బుస రవి రామగిరి సంతోష్,రాపాక సుభాష్,తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం విజయవంతం చేయండి

**సూర్య - మానకొండూర్ :**



ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడింది టిఆర్ఎస్ పార్టీ అని, గులాబీ జెండా ఎగురవేసి 25 సంవత్సరాలు పూర్తయినదని, పదవులను త్యాగం చేసి తెలంగాణ తెచ్చుకున్నమన్నారు.ఈ నెల 27వ తేదీన భారీ బహిరంగ నిర్వహిస్తున్నామని, సుమారు మానకొండూరు నియోజకవర్గం నుండి 12,000 మంది ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉదయం 10 గంటలకు గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరి రానున్నారని, ఒక రోజు ముందే ట్రాక్టర్ల ద్వారా, కాలినడకన సభకు బయలుదేరుతారని తెలియజేసారు.కాంగ్రెస్ పార్టీ రజాతోత్సవ సభను అడ్డుకోవాలని చూస్తున్నారని, కచ్చితంగా సభను నిర్వహిస్తామని, రేవంత్ రెడ్డి తాటాకు చప్పులకు భయపడేది లేదన్నారు. చట్ట ప్రకారం సభను నిర్వహిస్తామని విజయవంతం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్,నాయకులు సిద్ధం వేణు. శాతరాజు యాదగిరి రామంచ గోపాల్ రెడ్డి, దేవ సతీష్ రెడ్డి, పిండి సందీప్ ఆంజనేయులు, వివిధ మండలాల మాజీ జెడ్పిటిసిలు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం కోర్సులు..

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం కోర్సులు ప్రారంభమ య్యాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి పేర్కొనా న్నరు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జర్నలిజం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచ వ్యాప్తంగా వార్తల సేకరణ వార్త రాసే విధానం వార్త లక్షణాలు వార్త నిర్మాణం లీడ్ ఎడిటింగ్ వార్త కథనాలు వార్త అనువాదం ఇంటర్వ్యూలు చేసే విధానం జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు మ్యాగజైన్లు పుస్తకాలు సోషల్ నెట్వర్కింగ్ సోషల్ మీడియా సైట్లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి ఉన్నత చదువులు ఉద్యోగ ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారు కావాలని ప్రిన్సిపల్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం తెలుగు విభాగం దీపిక భార్గవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ అధ్యాపకులు ధర్మపురి ఆంజనేయులు శ్రవణ్ ఆది విష్ణు బిక్షమయ్య మనోహర్ శ్రీనివాస్ సుచరం శ్రీనివాస్ మహేష్ కృష్ణ ప్రసాద్ శైలజ జగన్నాథం. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువల గురించి ప్రజలకు తెలపాలి

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలంలో జై భీమ్,జై బాపు, జై సంవిధాన్ పాదయాత్రలు కొనసాగుతూన్నాయి .మంగళవారం మండలంలోని సీతారాంపూర్, పిచుపల్లే,ఉల్లంపల్లి గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలను గ్రామ శాఖల అధ్యక్షులు తెలు వెంకన్న యాదవ్,పీచు మల్లారెడ్డి,కానవేణి శివకుమార్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. రాజ్యాంగం విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారు. ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాలు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ పిలుపుమేరకు మండలంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర ద్వారా గ్రామంలోని వీధుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ,రాజ్యాంగ చిత్రపటాలను చేత పట్టుకొని పర్యటించారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సందేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాలకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్




అర్బన్ బ్యాంక్ చైర్మన్,మండల ఇంచార్జి గడ్డం విలాస్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మాగాంధీ సిద్ధాంతాలను,అంబేద్కర్ రసిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని,రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందని,రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,వంగర మల్లేశం,సాంబారి బాబు,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్,నాగుల, సతీష్,మార్క రాజు,గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి, మహమ్మద్ కుదుబుద్దిన్,పీచు మల్లారెడ్డి ,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,తెలు వెంకన్న,గోగురి మురాహారి రెడ్డి,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు అందే పరశు రాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,బోయిని వంశీకృష్ణ, పోటు మల్లారెడ్డి,పచ్చిమట్ల జగన్ గౌడ్,గోగూరి మురాహారి రెడ్డి,దెంచనోజు చంద్రశేఖర్,కూరెళ్ల కిషోర్,గోలి మహేందర్ రెడ్డి,సంధి రాజిరెడ్డి,ఒంటెల మల్లారెడ్డి,మూసాపురి తిరుపతి,బండ సంపత్, హనుమల్ల మాధవరెడ్డి,గోలి మల్లారెడ్డి,పీచు రాజిరెడ్డి,మామిడి కుమార్ గౌడ్,మూసాపురి పోచయ్య,బొట్ల మొండయ్య ,పీచుపల్లి దేవేందర్, పార్నంది సంపత్,తాటిపల్లి పరశురాములు,విలాసాగరం సంపత్,ఆసరి ఐలయ్య,గాలిపెల్లి సదయ్య, మహదేవ్ నరసింహులు,నేరెళ్ల సత్తయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో సంజనకు సిల్వర్ మెడల్

**సూర్య, హుజూరాబాద్ రూరల్**



హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న పాకాల సంజనకు మంగళవారం మ్యాథ్స్ ఒలంపియాడ్ లో సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రం లభించింది. కాగా ఈ అవార్డును కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంజనకు అందజేశారు. సిల్వర్ మెడల్ పొందిన పాకాల సంజనను మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## మారిన వ్యవసాయ శాఖ అధికారుల సెల్ నెంబర్లు

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారుల సెల్ నెంబర్లు మారాయని, కొత్త నెంబర్లు ఈ ప్రాంత వాసులు నోట్ చేసుకోవాలని హుజూరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు గూండా సునీత తెలిపారు. హుజూరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు 8977746356, హుజూరాబాద్ మండల వ్యవసాయ అధికారి 8977746360, జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి 8977746361, వీణవంక మండల వ్యవసాయ అధికారి 8977746362, సైదాపూర్ మండల వ్యవసాయ అధికారి 8977746364, ఇల్లందకుంట మండల వ్యవసాయ అధికారి 8977746359 నెంబర్లను ప్రజలు నోట్ చేసుకోవాలని సూచించారు.

## నేటి నుండి వార్షిక పరీక్షలు

**సూర్య, హుజూరాబాద్**

2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు(ఎస్ఏ - 2) బుధవారం నుండి ఈనెల 17వ తేది వరకు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 9వ తేదిన తెలుగు, 10వ తేదిన హిందీ, 11వ తేదిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగు, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఆంగ్లము, 12వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఆంగ్లము, 6, 7 తరగతులకు సాంఘిక శాస్త్రము, 8,9 తరగతులకు గణితము, 13వ తేదిన ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గణితము, 6, 7 తరగతులకు సామాన్య శాస్త్రము, 8, 9 తరగతులకు భౌతిక శాస్త్రము, 16వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఈవిఎస్, 6, 7 తరగతులకు గణితము, 8, 9 తరగతులకు జీవశాస్త్రము, 17వ తేదిన 8, 9 తరగతి వరకు సాంఘిక శాస్త్రము నిర్వహించడం జరుగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఒకటి నుండి 7వ తరగతి వరకు పరీక్షలు 9 గంటల నుండి 11.30 వరకు, 8 తరగతి కి 9 గంటల నుండి 11.45 వరకు, 9వ తరగతికి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

**- నిబంధనల ప్రకారమే పరీక్షలు.....**

హుజూరాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి వరకు జరిగే వార్షిక పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించాలని హుజూరాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### - రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మానవత్వాన్ని చాటు కున్నారు. కలెక్టరేట్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను హుటాహుటిన దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. సిరిసిల్ల పట్టణంలోని కలెక్టరేట్ దగ్గరలో గల సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న కారు బైక్ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో యువకులను ఆసుపత్రికి తరలించడంతో వారికి ప్రాణాపాయం తప్పింది.కాగా ప్రమాద స్థలంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడంతోని ప్రమాదం జరిగినట్టు గుర్తించిన జిల్లా కలెక్టర్ ట్రాఫిక్ సిగ్నల్స్ నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు.

## యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన ప్రణవ్

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కుడి భుజం లాంటిదని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకం అని అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్ధవంతంగా ఎదుర్కొని పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా, యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు. కార్యాలయం ఏర్పాటు చేసిన శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ, జిల్లా కమిటీ బాధ్యులు నియోజకవర్గ కమిటీ బాధ్యులు, , మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పాల్గొన్నారు.





## ఎస్ఎస్సి స్పాట్ కేంద్రాన్ని సందర్శించిన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక కరీంనగర్ సెయింట్ జాన్స్ స్కూల్‌లో నిర్వహింపబడుతున్న ఎస్ ఎస్ సి స్పాట్ కేంద్రాన్ని మంగళవారం టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్ సందర్శించినారు. వారు స్పాట్ అధికారి అయిన జిల్లా విద్యాధికారితో ప్రాతినిధ్యం చేస్తూ అనారోగ్యంతో, ఇతరత్రా సంబంధిత కారణాలతో అభ్యర్థించిన వారిని స్పాట్ విధుల నుండి మినహాయించి ఇతరత్రా కోరుకున్న వారికి అట్టి స్పాట్ విధులను కేటాయించవలసిందిగా కోరారు. స్పాట్ కేంద్రంలో పనిచేస్తున్న అన్ని రకాల సిబ్బందికి వీలైనంతగా తగిన ఏర్పాట్లు సౌకర్యాలు సమకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న స్పాట్ వాల్యుయేషన్ బకాయలు చెల్లించుటకు ప్రాతినిధ్యం చేశారు .స్పాట్ సజావుగా సాగడానికి తగు విధంగా పరస్పర సహకారంతో విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టి పి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీధర్, కరీంనగర్ టౌన్ అధ్యక్షులు హరికృష్ణ,సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు, కరీంనగర్ ,సిరిసిల్ల జిల్లా టిపిటిఎఫ్ నాయకులు , సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమం పై టీచర్లకు అవగాహన

**సూర్య, హుజూరాబాద్**

ఈనెల 19న హుజురాబాద్ పట్టణంలో నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమం పై మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో టీచర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజలకు పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల మరింత అవగాహన పెంచేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రయోగశాలను తయారు చేసి ప్రదర్శించాలని అన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలోనే మొదటిసారిగా హుజురాబాడ్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సంజీవయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగుతుంది. నగరంలోని నాఖా చౌరస్తా నుండి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి 4,5,26,27,28 డివిజన్ల మీదుగా వైశ్య భవన్ వరకు కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభించే ముందు నాయకులు కార్యకర్తలతో నరేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అదే విధంగా అంబేద్కర్ ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని కూడా క్షమించరాదని ఆయన పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎండి తాజ్,కర్ర రాజశేఖర్,ఖంరోద్దీన్,షబానా మహ్మద్, షెహెన్షా,దన్న సింగ్ ,బషీర్,జిడి రమేష్, మసుమ్ ఖాన్, ఖలీల్, బషీర్, భారీ, జమీల్, జాఫర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల అభ్యున్నతికి ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి

**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలి**
**- ఇండస్ట్రియల్ పార్క్ లో ఎస్సీ ఔత్సాహికవేత్తలకు భూ కేటాయింపులు చేపట్టాలి**
**- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్**

**సూర్య-గోదావరిఖని**



భారత రాజ్యాంగం ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలు, జాతులు, తెగల, సమూహాల అభ్యున్నతికి ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, మంచిర్యాల డీసీపీ అగడి భాస్కర్, జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసేర్చ్ అధికారి డి.వరప్రసాద్ లతో కలిసి ఆయన రెండు జిల్లాల అధికారులతో సమీక్షించారు. సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను రాంచందర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలని, నిందితులకు చట్టం ప్రకారం శిక్ష పడేందుకు వీలుగా అవసరమైన సాక్ష్యాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, పోలీసులకు అందిన ఫిర్యాదుల పై వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేసి చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిమ్న వర్గాల యువత పరిశ్రమలు స్థాపించేలా చూడాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు సబ్సిడీ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. రామగుండం, బెల్లంపల్లి లో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎస్సీ ఔత్సాహికవేత్తలకు భూ కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఎస్సీలకు గ్యారెంటీ లేకుండా రుణాలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బ్యాంకర్లు తూచ తప్పకుండా పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్లకు చెప్పారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన, స్టాండప్ ఇండియా, ముద్రా రుణాలు వ్యాపారవేత్తలకు అందించాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరిశ్రమలకు సబ్సిడీ సొమ్ము విడుదలయ్యే విధంగా ప్రభుత్వా నికి నివేదిక సమర్పించాలని సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ క్రింద వివిధ సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు మళ్లీ ఎంపిక కాకుండా నూతన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీల పై ఎస్సీలకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, కులాంతర వివాహాల సబ్సిడీ సకాలంలో అందే విధంగా చూడాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ఎస్సీ లబ్దిదారులకు విద్యా రుణాల మంజూరు ప్రక్రియ ఎలా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యా రుణాల పంపిణీ పై కూడా విస్తృతంగా ప్రచారం కల్పించాలని రాంచందర్ సూచించారు. భూ వివాదాల సమయంలో సర్వే నిర్వహించాలని, దళితుల భూమిని ఆక్రమించాలని చూసే వారి పై చట్ట పరిధిలో కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడం లేదనే మాట బయట బలంగా వినపడుతుందని, తప్పుడు కేసు కాని పక్షంలో తప్పనిసరిగా విచారించి నిందితులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తీర్పులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని శాఖల వారిగా బ్యాక్ లాగ్ పోస్టులు, కారుణ్య నియామకాలు, పదోన్నతుల పెండింగ్ వివరాలను అందించాలని అన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్టీపీసీ, సింగరేణి, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కింద జరిగే భూసేకరణలో దళితులకు కూడా న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరగాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, పెద్దపల్లి, గోదావరిఖని ఏసిపి లు, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య చందుర్తి**




ఏఐసిసి, టిపిసిసి ఆదేశాలు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచన మేరకు చందుర్తి మండలం బండపల్లి,ఎనగల్, జోగాపూర్ గ్రామాలలో మంగళవారం రోజున జై బాపు, జై భీమ్, జై సంవిదాన్‌లో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎక్సయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ లు మాట్లాడుతూ గ్రామంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి తెలియజెప్పేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టి నేటికీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరిస్తూ, రాజ్యాంగాన్ని సంరక్షించే ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మాజీ జడ్పిటిసి నాగం కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్, వేములవాడ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు న్యాత నవీన్,మండల యూత్ అధ్యక్షులు సంతపురి బాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు. లచ్చిరెడ్డి, మల్లా రెడ్డి, మల్లేశం, ప్రభాకర్, శంకర్, తిరుపతి, గంట మల్లేశం,సాయి, నాగం గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసానికి యూనియన్ బ్యాంక్ అవకాశం కల్పించాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని రాజీవ్ యువ వికాసం పథకంలో భాగం గా ఉమ్మడి అడవిపదిర, గర్జనపల్లి, వన్‌పల్లి గ్రామాల ప్రజలకు యూనియన్ బ్యాంక్ కోనరావుపేట బ్రాంచ్ సెలెక్ట్ చేసుకునే ఆప్షన్ లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు నష్టపోయే పరిస్థితి ఉందని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా ఈ మూడు గ్రామాలకు సర్వీస్ బ్యాంక్ గా యూనియన్ బ్యాంక్ కోనరావు పేట ద్వారా ఎన్నో సేవలు ఇక్కడి ప్రజలు పొందారు అని అన్నారు. గతం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతు పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు కూడా ఇచ్చిన దాఖలు ఉన్నాయి. కేవలం మండలంకు కే డి డి సి బి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మాత్రమే ఉండడం మళ్ళీ సిరిసిల్లలో ఉన్న ఐ సి ఐ సి ఐ బ్యాంకు ఇవ్వడం వల్ల గతంలో బ్యాంకులతో అనుసంధానం ఉన్న బ్యాంకులు లేకపోవడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని వాపో యారు. ఎక్కువ బ్యాంక్ లు ఇవ్వడం మూలంగా ఎక్కువ లబ్బిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కోరారు. ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి సాఫ్ట్వేర్‌ను అప్డేట్ చేసి నిరుద్యోగ యువతి యువకులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపెల్లి రవి, ఇసంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గజవాహనంపై సీతారామస్వామి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని అతి పురాతన ప్రాచీనమైన శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళవారం శ్రీ సీతారామస్వామి గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సీతారామ స్వామి గజవాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ చందుర్తి మండల అధ్యక్షులుగా మర్రి రాజు

**సూర్య చందుర్తి**



జాతీయ మానవ హక్కుల కమిటీ చందుర్తి మండల శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మర్రి రాజు నియమితులైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనివాస్ ఆదేశానుసారం. ఎన్ హెచ్ ఆర్ సి రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ చింతలపల్లి అనిల్ నియామక పత్రాన్ని అందజేసి మండల బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ అనిల్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి మండల శాఖ అధ్యక్షులుగా మర్రి రాజు నీయమకంపట్ల హార్షం వ్యక్తం చేస్తూ చందుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు ఆయనను అభినందించారు.

## హనుమాన్ దీక్ష దారులకు బిక్ష ఏర్పాటు చేసిన మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ హనుమాన్ భక్త మండలి స్వాములకు నాగుల ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ జెడ్పిటిసి మంజుల రామ లింగారెడ్డి.సుమారు 60 మంది హనుమాన్ స్వాములు భిక్ష కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామ లింగారెడ్డి కుటుంబ సభ్యులకు హనుమంతుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వచనం అందించిన హనుమాన్ స్వాములు.

## మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

**సూర్య బోయినపల్లి**



మండలము తడగొండ గ్రామానికి చెందిన ఎడపెల్లి తార ఇటీవల అనారోగ్యముతో మృతి చెందారు. మంగళవారం తడగొండ బిజెపి పక్షాన మినుకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం బస్తా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిజెపి నాయకులు సింగరీ వెంకటేష్,ఎడపల్లి చంద్రయ్య, బండారి మహేష్, ఎడపల్లి మహేష్, కట్ట తిరుపతి, సావనపల్లి తిరుపతి, ఎడపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు కనీస వసతులు బస్ షెల్టర్ కల్పించండి

**- మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి**

**సూర్య బోయినపల్లి**



మండలం కొదురుపాక, వెంకట్రావుపల్లి ప్రధాన స్టేజీల వద్ద బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అలాగే మౌలిక కనీస వసతులు కల్పించాలని మండల సిపిఎం పార్టీ పక్షాన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జిల్లా అధికారులకు ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రతిరోజు మహిళా ప్రయాణికులు, స్టేజిల వద్ద బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండలకు తట్టుకోలేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదిగిన ఈ రెండు స్టేజీల వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# పెన్షన్ సవరణ రద్దుకు పోస్టు కార్డుల ఉద్యమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పెన్షన్లకు కోతలు పెట్టే పెన్షన్ సవరణ రద్దు చేయాలని కేంద్రప్రభుత్వం ను కోరుతూ ప్రధానమంత్రి మోదీకి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ కార్యాలయంలో జిల్లా ,డివిజన్, మండల శాఖల ప్రతినిధులు సమావేశమై ప్రధానమంత్రి మోదీకి పోస్టు కార్డులపై వినతులు రాసిన పెన్షనర్లు పోస్టల్ డబ్బాలో పోస్టు కార్డులు వేశారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ దారులకు



హాని చేసే పెన్షన్ సవరణ బిల్లును 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో ఆమోదింప చేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బిల్లు చట్ట రూపములోకి రాగానే కేంద్రప్రభుత్వం అమలుచేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేస్తాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోని పెన్షనర్లు కూడా తీవ్రంగా నష్టపోతారని ,పెన్షనర్ల కడుపుకొట్టే ఈ పెన్షన్ బిల్లు సవరణ ను వెంటనే రద్దు చేయాలని,సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి మోదీని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కోరారు.రద్దు చేయని పక్షం లో ఉద్యమ కార్యాచరణకు నిర్ణయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు భీమయ్య,నారాయణ,దేవేందర్ రావు, కరుణ, విజయలక్ష్మి,జిల్లా,డివిజన్,మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### - గోరువంతుల ప్రవీణ్ కుమార్..

**సూర్య మెట్‌పల్లి:-**



జగిత్యాల జిల్లా మోరంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మెట్‌పల్లి మండల అధ్యక్షుడు గోరుమంతల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను అనుభవించి రాజ్యాంగాన్ని రచించి సమాజానికి చట్టాలను అందిచాడని అలాంటి మహానుభావుని కించపరుస్తూ, ద్వేషం వెళ్ళగకుతూ ఆయనను అవమానించే విధంగా కొందరు చర్యలకు పాల్పడుతున్నారని. అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు లేకపోవడం వల్లనే పదేపదే ఇలాంటివి పునరవృతం అవుతున్నాయని అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేస్తు అంబేద్కర్ ను అవమానిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ఇలాంటివి దాడులు పునరావృతం కాకుండా ఉంటాయని పోలీస్ శాఖ నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

### - సిడిపిఓ మణెమ్మ

**సూర్య కోరుట్ల టౌన్**



పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మెట్ పల్లి సమగ్ర శిశు సంక్షేమ శాఖ అది కారిని మణెమ్మ అన్నారు. మంగళవారం రోజున పోషణ మాసోత్సవాల్లో భాగంగా మెట్ పల్లి, కోరుట్ల పట్టణాల్లో నీ అంగన్వాడి కేంద్రాల్లో పోశన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బాలామృతం, కిచెన్ గార్డెన్, పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నపిల్లల పెరుగుదల, వెయ్యి రోజుల ప్రాముఖ్యత తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భిణులకు మొదటి వంద రోజుల సంరక్షణ తల్లి బిడ్డలకు జీవిత కాలపు రక్షణ అన్నారు. గర్భిణీ స్త్రీలు ఐరన్ మాత్రలు వాడాలని అదేవిధంగా అదనపు పోషణ రోజుకు 8 నుండి 10 గంటల విశ్రాంతి అవసరమని తెలిపారు.శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలను పట్టించాలని ఈ ముర్రె పాల వల్ల బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. దీని ద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజాగ్ భారతి, షమీం సుల్తానా మరియు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

**సూర్య,రాయికల్**




సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఇంచార్జీ రాగిల్ల సత్యనారాయణ అన్నారు.రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలో సమిష్టిగా పనిచేసి, మున్సిపల్ ఎన్నికలలో అధికారం చేపట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి,జిల్లా మహిళా అధ్యక్షురాలు సూరతని భాగ్య లక్ష్మి,నాయకులు మచ్చ నారాయణ,కుర్మా మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కుంబోజీ రవి,బన్న సంజీవ్,భూమేష్, శ్రీనివాస్, రామన్న, రవి,కిషోర్,సుమన్,మహేందర్, రెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

**సూర్య మంథని**



మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులు చేసే క్రమంలో తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో 11 మంది కూలీలకు తీవ్ర గాయాలయి, అస్వస్థతకు గురయ్యారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధి హామీ కూలీలను ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తేనెటీగల దాడికి గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఎపిఓ సదానందం, టెక్నికల్ అసిస్టెంట్ సారమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్ ఆర్ల సందీప్ గొర్రెంకల సురేష్ మంథని లింగయ్య, బావు రవి తదితరులు పాల్గొన్నారు.

## రామన్న క్రికెట్ టోర్నమెంట్ విజేత కమాన్ పూర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోచమ్మకుంటలో శ్రీరామ నవమి రోజున ప్రారంభించిన రామన్న క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసాయి. మూడు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా క్రికెట్ టోర్నమెంట్ కొనసాగింది. టోర్నమెంట్లో 10 జట్లు పాల్గొనగా కమాన్ పూర్ , జూలపల్లి గ్రామాలకు చెందిన జట్లు ఫైనల్ కు చేరుకు న్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్ లో కమాన్ పూర్ జట్టు విజేతగా నిలవగా జూలపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం నిర్వాహకులు రాజకీయ, స్వచ్ఛంద సంస్థల నాయకుల చేతుల మీదుగా బహుమతులు, నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా తమ ప్రతిభను కనబరిచే ప్రయత్నం చేశారన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు బాట వేస్తుందని, ఓడిన జట్ల క్రీడాకారులు నిరాశ చెందవద్దని.. ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనగంటి జగన్నాథరావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, మల్యాల తిరుపతి, ఎంఏ రఫీక్, అంబీరు శ్రీనివాస్, రంగు సత్యనారాయణ గౌడ్, నగునూరి నర్సయ్య గౌడ్, బొజ్జ నరసింహ చారి, బొజ్జ సాగర్, చదువు వెంకట్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, మెడగోని విజయ్, జంగపెల్లి సతీష్, జంగవెల్లి శ్రీనివాస్, మేరుగు కుమార్, మెడగోని సాయి, జంగపల్లి రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మండల ఆర్ఎంపిల అధ్యక్షుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో సందేల కనకమ్మ కుటుంబాన్ని మంగళవారం రామగిరి మండల ఆర్ఏంపి, పిఏంపి ల అధ్యక్షులు బొద్దుల జగన్ నేత పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు సూదుల ఐలయ్య, రోడ్డ శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, చింతం కిరణ్, చింతం మహేందర్ లు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి.

**సూర్య సారంగపూర్**



జగిత్యాల రూరల్ మండలం లోని మోరుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూడూరి శోభన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఇలాంటి చర్యలకు పాడుపడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. గత నెలలో సారంగాపూర్ మండలంలోని నాగు నూరులో విగ్రహానికి అవమానం పరిచిన నిందితులను గుర్తించగా ఆ సంఘటన మరువకముందే ఇలాంటి చర్యలకు పాల్పడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మిరాజ్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర మహేష్. నాలువల ప్రవీణ్, శతరాజ్ ధర్మయ్య, చిట్యాల మల్లయ్య, జంగం రవీందర్,మేకల లచ్చయ్య, మనోహర్ హరీష్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన క్రీడ

### - కరాటేతో ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయి

### - అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**సూర్య మల్యాల**



కరాటే అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి పొందిన యుద్ధక్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్యాల ఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి పాఠశాలలో కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్ ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడ ుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ కల అని అన్ని యుద్ధవిద్యలకు ఇది మాతృ కల అని కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ రక్షణ తో పాటు శారీరకంగా మానసికంగా దృడంగా తయారవతరన్నారు. కరాటేతో ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయి నేటి సమాజంలో జరుగు తున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మహిళా కరాటే నేర్చుకోవాలని అన్నారు.అలాగే క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలను విద్యార్థులకు వివరించారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మెన్ , చీఫ్ ఎగ్జామినర్ కె వసంత్ కుమార్ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించి కరాటే లో వివిధ స్థాయి ఎల్లో, ఆరేంజ్, గ్రీన్, బ్లూ, మెరూన్, బ్రౌన్ బెల్ట్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దుబాయ్ వారధి సంఘం చేయూత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన పల్లికొండ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా మృతుని కుటుంబం పేదరికంతో ఉండడంతో దుబాయ్ లో ఉన్న ప్రవాస భారతీయులు అంత కలిసి వారధి సంఘంగా ఏర్పడి మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయూతని అందించారు.ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన రామాజీపేట యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేసుకుని,గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు,సేవా కార్యక్రమాలు ఆర్థిక చేయుతనందిస్తూ తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన పల్లికొండ లక్ష్మి నారాయణ ఉపాధి నిమిత్తం దుబాయ్ వలస వెళ్లి,అనారోగ్యంతో తిరిగి వచ్చి ఇటీవల మృతి చెందాడు.కాగా దుబాయి వారధి సంఘం సభ్యులు లక్ష్మీనారాయణ కుటుంబానికి రూ.48,350 రూపాయలు అందజేసి,తమ సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను మాజీ సర్పంచ్లు దశమందం వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావు,గ్రామ నాయకులు గుజ్జు ల మోహన్ రెడ్డి ,కిరణ్ రెడ్డి,ఇద్దం సుదీర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, భరత్ రెడ్డి,జంబర్తి నవీన్,గ్రామస్తులు అభినందించారు.

## నేడు చొప్పదండి నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

**సూర్య, గంగాధర**

గంగాధర మండల కేంద్రం లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబందించిన, చొప్పదండి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగిందని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ తెలిపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీలోని వివిధ విభాగంలోని నాయకులు,సీనియర్ నాయకులు,పార్టీ శ్రేయోభిలాషులు,కార్యకర్తలు, హాజరు కావాలని కోరారు.

### మహనీయుల స్ఫూర్తితో
# సామాజిక సమస్యలపై పోరాడుదాం
### -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహనీయుల స్ఫూర్తితో సామాజిక సమస్యలపై పోరాడుదామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావులు అన్నారు. సెంటినరీ కాలనీ లో యూనియన్ కార్యాలయంలో ఆర్జీ-3 డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుంచి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తుందని, అందులో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతి నుండి ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదివే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించాలని, ఈ క్యాంపెయిన్ సందర్భంగా "సమకాలిన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం-అంబేద్కర్-కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సులు, సెమినార్లు నిర్వహించాలని, ఏప్రిల్ 8, 9,10 తేదీల్లో సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. ఏప్రిల్ 13న జిల్లా కేంద్రాల్లో సామాజిక న్యాయ సాధన బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఏప్రిల్ 14న సిఐటియు అనుబంధ సంఘాలు అన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కార్మికులను, యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ ఆపాలని, కార్పొరేట్, మతోన్మాద విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ఎద్దు కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, అహమెద్ పాష, గుత్తికొండ గోపాల్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, రవికుమార్, సదానందం,రమణారెడ్డి, ఎల్లయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంచేంతవరకు పోరాడుతా
### - లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో పనిచేసిన కార్మికులతో పాటు దేశవ్యాప్తంగా కోల్ ఇండియా పరిధిలోని అన్ని బొగ్గు గనుల్లో సుదీర్ఘ కాలం కష్టించి పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు చాలీచాలని పెన్షన్ అందుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బొగ్గు గని కార్మికులకు సంబంధించిన పెన్షన్‌ను పెంచాలని కోరుతూ లోక్ సభలో జీరో అవర్ లో అత్యవసర సమస్యగా ఆయన ప్రస్తావించారు. 1989లో అప్పటి కేంద్ర మంత్రి, జి.వెంకటస్వామి(కాకా) బొగ్గు గని కార్మికులకు పెన్షన్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని, అప్పటి నుంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఆ పెన్షన్ పెంపుదల చేయాలనే నిబంధనలున్నా వాటిని తుంగలో తొక్కడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే స్పందిస్తూ.. బొగ్గు గని కార్మికులకు సంబంధించిన పెన్షన్ స్కీమ్ ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్ష చేయాలని నిబంధనలున్నాయని అంగీకరించారు. అయితే



1989లో ఈ స్కీమ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు పెన్షన్ సవరణ జరగలేదని స్పష్టం చేశారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు 2031-32 నాటికి రూ.47,961 కోట్ల లోటు ఉండబోతుందని మంత్రి పేర్కొన్నారు. కాగా ఈ పెన్షన్ లోటు సమస్యను పరిష్కరించడానికి, రిటైర్డ్ కార్మికులకు న్యాయ మైన పెన్షన్ అందించడానికి ఏ విధ మైన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన రిటైర్డ్ కార్మికులకు న్యాయం జరిగే వరకు విశ్రమించకుండా పోరాడుతానని ఎంపీ స్పష్టం చేశారు.

## భక్తాంజనేయ ఆలయంలో ఫ్లోరింగు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని రాయపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ సంతాన నాగేంద్ర స్వామి ఆలయ ఆవరణలో కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాసరెడ్డి సహకారంతో చేపట్టిన ఫ్లోరింగ్ పనులను మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ముందుగా మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఆలయంలో ఫ్లోరింగ్‌కు సహకరించాలని వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాసరెడ్డిని అడగగానే వెంటనే స్పందించి ఆలయ ఆవరణలో ఫ్లోరింగ్ పనులు చేపట్టినందుకు జిన్నా శ్రీనివాసరెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల జనార్దన్ రెడ్డి, భూమి రెడ్డి, ఉమ్మారెడ్డి తిరుపతిరెడ్డి, వంగల రవీందర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మేకల తిరుపతి, వంగల తిరుపతిరెడ్డి, బోయిని ఐలయ్య, చందర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**సూర్య ఓదెల**

పొత్క పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి రైడ్ చేయగా ఓదెల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4050 రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్‌లు పేక పత్తాలు స్వాధీనం చేసుకున్నారు. వారి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐఎన్టీయూసీ యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కొత్తగూడెంలో సివిల్ జీఎం సూర్య నారాయణ ను కోరారు. ఐటీ, ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో సివిల్ జీఎం సూర్యనారాయణ,హెచ్ఆర్‌డి జీఎం గుంజపడుగు రఘుపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పోతన కాలనీ నుంచి సెంటనరీ కాలనీ కి వచ్చే నీటి పైప్ లైన్, ఓసీపీ-2 మెయిన్ రోడ్ మరియు సెంటనరీ కాలనీ నుంచి గోదావరిఖని కి కోల్ కారిడార్ రోడ్డు గురించి సంప్రదించి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం వస్తే పనులు చేయడం ఇబ్బంది అవుతుందని తెలిపారు. అదే విధంగా సింగరేణి పరిసర ప్రాంతాల యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, అప్రెంటిస్ త్వరగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియా కన్వీనర్‌గా బాలంకూస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి షెడ్యూల్డ్ క్యాస్ట్ & షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్ అసోసియేషన్(రి.నెం.1630/1982) ఆర్జీ-3 కన్వీనర్‌గా ఆకునూరి బాలంకూస్ ను నియమించినట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆకునూరి బాలంకూస్ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్‌లో ఈపి ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల మల్లేష్ గౌడ్‌ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ చేతికి ఇటీవల గాయం అయింది. గాయానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, నాగేపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో గంగాదేవి బీరన్న కొలుపు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేట గ్రామంలో యాదవుల కులదైవమైన గంగాదేవి బిరన్న ఉత్సవాలు నేటి బుధవారం నుంచి 17వ తారీకు గురువారం వరకు ఉంటాయని గొల్ల, కురుమలు తెలిపారు. మండలంలోని ప్రజలందరూ వచ్చి ఈ యొక్క పండుగను విజయవంతం చేయాలని ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి ఈ పండుగను నిర్వహిస్తామని అన్నారు. ఈ పండుగకు వచ్చి గంగాదేవి బీరన్నను మొక్కుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఒగ్గుడోలు చప్పులతో వారం రోజుల పాటు ఊరిలో పండుగ వాతావరణం నెలకొంటుందని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆ యొక్క దేవుళ్ళ కృప కటాక్షాలు పొందాలని గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు తెలిపారు.

## కృష్ణవేణి విద్యాసంస్థల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థల కు చెందిన యూకేజీ, ఫిఫ్త్ క్లాస్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం స్థానిక ఒక ప్రైవేటు గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఎం.శ్రావణ్ కుమార్, కె.సాయిచంద్, సాయి గణేష్, మనోజ్ ను డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మంజుల శ్రీనివాస్ రెడ్డి మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. చివరగా విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## సఫాయి కార్మికునిపై చర్యలు చేపట్టాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

వాట్సాప్ గ్రూప్‌లో మాజీ సీఎం కేసీఆర్ ను కించపరుస్తూ రూపొందించిన వీడియో ప్రచారం చేసిన లోంక కేసారం జీపీ సఫాయి కార్మికుడు తిరుపతిపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని మంగళవారం కలవచర్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాపతి శేఖర్ సీనియర్ నాయకులు బొంకూరి పోచం, యాదగిరి ఓదేలు ఎంపీవో ఉమేష్ కు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తిరుపతికి దళిత బంధు స్కీం ద్వారా ట్రాక్టర్ కూడా మంజూరు కాగా తీసుకున్నాడని, సదరు వ్యక్తి లోంకకేసారం గ్రామంలో ఎండీ.మంజూర్ సైన్యం అనే వాట్సాప్ గ్రూప్‌లో ఉదయం 9గంటల సమయంలో తమ అధినేత కేసీఆర్ పై దుష్ప్రచారం గల వీడియోను ప్రచారం చేసినట్లు ఎంపీవో కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## డైరెక్టర్(పా)ను సన్మానించిన యూనియన్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ డైరెక్టర్(పా)గా కొప్పుల వెంకటేశ్వర్లు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. బోకే అందించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా రామగుండం మెయిన్ హాస్పిటల్ నుంచి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతిపై కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లిన డా.కిరణ్ రాజ్ కుమార్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. బోకే అందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కె.రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ డిటిరావు, గంగాధర్, సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, అక్కెపల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ పని స్థలాలకు వెళ్లి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కాంగ్రెస్ మ్యానిపెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రకారం మహిళా శక్తిని వెలికితీసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మహిళల




పేరిటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళలపేరిటనే రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లుఅందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఆర్టీసిలో మహిళలు అద్దె బస్సులను నడుపుకోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, భోజన పథకం లాంటి కార్యక్రమాలను మహిళలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళామణులందరిని పారిశ్రామికవేత్తలుగా చూడాలన్న సంకల్పంతో వారికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలోమంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసేకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను అమలు చేయడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగారావు, పెండ్రి రమాదేవి, మూల సరోజన, కుడుదుల వెంకన్న, రావికంటి సతీష్, బూడిద శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య కోసం ప్రవేశ పరీక్ష....

**సూర్య- పెద్దపల్లి రూరల్**

ఈనెల 24వ తేదీన టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకొవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.కుమారస్వామి, కే.లక్ష్మణ్ లు కోరారు. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతిభావంతులైన గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తున్నారు.దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4, 5,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5, 6,7 తరగతులలో ప్రవేశం పొందుతారు. దీనికోసం 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. తెలుగు గణితం ఆంగ్లము మరియు పరిసరాల విజ్ఞానం నుండి ప్రశ్నలు ఇవ్వబడతాయి. ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మరియు ఒక్క మాటలో జవాబు రూపంలో ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు వారి ప్రవేశం పొందిన తరగతి నుండి డిగ్రీ ఆపై విద్య వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో కూడిన ఉచిత విద్యను అందజేస్తారు. గ్రామీణ నిరుపేదలు మరియు తల్లిదండ్రులు లేని విద్యార్థులు అర్హులు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి.పరీక్ష రాయడానికి https://forms.gle/uhxD4Dj8oyxMUdPM గూగుల్ ఫామ్ నింపి మీ పేరును చేసుకో గలరు. వివరాలకు,9949462278, 95054 79889 ఫోన్ నంబరు ను సంప్రదించగలరని కోరారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య ధర్మారం**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతి జరుపబోయే ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవ ఎన్నుకున్నారు.మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన నాయకుల సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా కాడే సూర్యనారాయణ. ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి రాజేశం గౌడ్, జాడి రాజన్న,అధ్యక్షునిగా: దేవి కిషోర్. ఉపాధ్యక్షులుగా ఎండి అశ్భు, రాగుల మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా కరేటి వేణు, కోశాధికారిగా దేవి వంశీకృష్ణ, గాజుల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శిగా బెక్కం సంతోష్,సంయుక్త కార్యదర్శిగా కనగర్తి ప్రసాద్, కార్యదర్శిగా శనిగారపు రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా దేవి జనార్ధన్,బొల్లి స్వామి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగు, జాడి రాజన్న, సుంచు మల్లేశం, వ్యవహరించారు.

## ఏప్రిల్ 15న రెండు మండలాలలో వాటర్ షెడ్ యాత్ర

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఏప్రిల్ 15న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట,గంభీరావుపేట్ మండలాల్లో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సమాన్ యోజన 2.0లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని,అందులో భాగంగా ఏప్రిల్ 15న ఉదయం ఎల్లారెడ్డి పేట మండలంలో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు దేవుని గట్టు తండా గ్రామంలో, మధ్యాహ్నం 2 గంటలకు గంభీరావు పేట మండలం మల్లా రెడ్డిపేట గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు.

## మురళిని పరామర్శించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు

**సూర్య సెంటినరీ కాలనీ**



కరీంనగర్‌లోని ఒమేగా హాస్పిటల్ లో కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామానికి చెందిన దాడి మురళి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వారిని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు.

## అత్యంత వైభవంగా ఆంజనేయ అభిషేకం

**- భారీగా తరలివచ్చిన భక్తులు**

**సూర్య బోయినపల్లి**

మండలం విలాసాగారులోని హను మాన్ దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా హను మాన్ భక్తులు హనుమంతునికి అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి హోమ కార్యక్రమాలు చేశారు. తొమ్మిది మంది హనుమాన్ భక్తులతో మొదలైన కార్యక్రమం దినదినంగా అభివృద్ధి చెందుతూ గ్రామంలో 141 మంది హనుమాన్ భక్తులు మాలధారణ చేశారు. 30 ఏళ్లుగా హనుమాన్ కు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు భక్తుడు ఏనుగుల కనకయ్య తెలిపారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1500 మంది స్వామివారి అన్నప్రదాలు స్వీకరించినట్లు ఏనుగుల కనకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిగంటి సురేందర్ రెడ్డి,హనుమాన్ ఆలయ కమిటీ అధ్య క్షులు వెంకటేశం,ఉపాధ్య క్షులు ప్రశాంత్,క్యాషియర్ మహేష్,కమిటీ సభ్యులు ఐలయ్య, భూమయ్య, హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్రియాల ఫిట్ సెక్రటరీ గా వి.వి.గౌడ్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గని పోచమ్మ టెంపుల్ వద్ద తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఫిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఫిట్ కార్యదర్శిగా వివి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శిగా ఎన్నికైన వివి గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## తిరిగి హస్తం గూటికి చేరిన 'తానిపర్తి'

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిప ల్ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు కు మంగళవారం రామ గుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయ కుడిగా, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ వస్తున్న గోపాల్ రావు 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు సుపరిచితుడుగా, అందరిని నవ్వుతూ ఆప్యాయంగా పలకరించే పేరు ఉన్న ఆయన ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కి రాజీనామా చేశారు. అప్పటి నుంచి స్తబ్దతగా ఉన్న గోపాలరావు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతారని అందరూ భావించగా, ఎట్టకేలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధిని చూసి పార్టీలోకి...

**- జువ్వాడి నరసింగరావు**

**సూర్య మెట్‌పల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వల సలు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి యరగొర్ల బాల చిన్నయ్య భారతీయ జనతా పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరగా జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, మెట్‌పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, శంకర్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, శేఖర్ గౌడ్, నల్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి భర్త కు సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని వకీల్ పల్లి ప్లాట్స్ లో బంజారా కులస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన తాజా మాజీ ఎంపిపి భర్త అరెల్లి కొమురయ్య గౌడ్‌ని వకీల్ పల్లి ఫ్లాట్స్ చెందిన బంజారా కులస్తుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.